

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

Voice of the leader

వైసీపీ పాలనలో రాష్ట్రం ధ్వంసమైంది. ఈ రాష్ట్రానికి మళ్లీ స్వర్ణయుగం రావాలి. రాతియుగం వైపు వెళ్తారా? స్వర్ణయుగం కోసం నాతో వస్తారా? అనర్హులను అందలం ఎక్కించి అనేక బాధలు పడుతున్నాం. భస్మాసురుడి లాంటి నేతను తెచ్చుకుని కష్టాలు పడుతున్నాం. ఒక్క ఛాన్స్ అంటే అందరూ నమ్మి జగన్‌కు ఓటేశారు. జగన్‌కు తెలిసింది.. రద్దులు, కూల్చివేతలు, దాడులు, కేసులే. ఒక్కసారే అని కరెంట్ తీగలు పట్టుకుంటే షాక్ తప్పదు.

- నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


పైశాచిక ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం

- బాలకృష్ణ

2

వసంత అవినీతి చిట్టా మొత్తం కోర్టు ముందు, ప్రజల ముందు ఉంచుతా

- దేవినేని ఉమా

7

# స్వర్ణయుగం సాధిద్దాం!

## తనతో కలిసి రావాలని ఆళ్లగడ్డ సభలో ప్రజలకు చంద్రబాబు పిలుపు



- భస్మాసురుడు లాంటి జగన్ వచ్చాకే ప్రజలకు కష్టాలు
- జగన్‌కు తెలిసింది రద్దులు, గుద్దులు, నొక్కుడు, బొక్కుడే
- సొంత చెల్లికి ఆస్తివ్వకుండా తరిమేసిన జగన్.. మాపై ఆరోపణలు చేస్తున్నాడు
- ఇరిగేషన్ ను నిర్వీర్యం చేసిన సీమ ద్రోహి జగన్
- పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి సీమను సస్యశ్యామలం చేస్తా
- జనసునామీని చూసి తాడేపల్లి పిల్లిలో వణుకు

4



## ఓటరు జాబితాలో ఎన్నడూ లేని విధంగా అక్రమాలు

- ఓటమి భయంతోనే వైసీపీ దొంగ ఓట్ల కుట్రలు
- వాలంటీర్లను విధుల్లో ఉంచి ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేస్తారా?
- బీఎల్వోలుగా సచివాలయ మహిళా పోలీసులా?
- సజావుగా ఎన్నికలు జరగకపోతే ప్రజాస్వామ్యం ఖూనీ
- అన్నీ సరిచేస్తామని సీఈసీ హామీ ఇచ్చారు
- మీడియాతో చంద్రబాబు, పవన్

2

కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి ఫిర్యాదు చేసిన టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్

## అధైర్యపడొద్దు... మేమున్నాం...

- బాధిత కుటుంబాలకు భువనేశ్వరి భరోసా
- రూ.3 లక్షలు చొప్పున ఆర్థికసాయం అందజేత



3

## జగన్ సర్కారు నిర్లక్ష్యం - "విజయనగరం" జిల్లాకు శాపం



- అడ్డగోలు దోపిడీపై తప్ప అభివృద్ధిపై శ్రద్ధ ఏది?
- తోటపల్లి ప్రాజెక్టు పూర్తిచేస్తానన్న హామీ ఏమైంది?
- జగన్‌రెడ్డి హామీలు - నీటిమీద రాతలు - 10

3

## చరిత్ర పునరావృతం కావాలి

ఎన్టీఆర్ తొలి ప్రమాణ స్వీకార స్మృతులు పంచుకున్న చంద్రబాబు

7

## జగన్ వేటు దళిత ఎమ్మెల్యేలపైనేనా : వర్ల

- ఈ సీఎం దళిత ద్వేషి
- చెట్టుమీద పిట్టలు ఎగిరిపోయినట్లుగా వైసీపీలో నుంచి ఎమ్మెల్యేలు లేచిపోతున్నారు
- 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం నిర్మిస్తే దళితులకు చేసిన ద్రోహాలు, పాపాలన్నీ పోతాయా

6



# ఓటరు జాబితాలో ఎన్నడూ లేని విధంగా అక్రమాలు

- ఓటమి భయంతోనే వైసీపీ దొంగ ఓట్ల కుట్రలు
- వాలంటీర్లను విధుల్లో ఉంచి ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేస్తారా?
- బీఎల్వోలుగా సచివాలయ మహిళా పోలీసులా?
- సజావుగా ఎన్నికలు జరగకపోతే ప్రజాస్వామ్యం ఖూనీ
- అన్నీ సరిచేస్తామని సీఈసీ హామీ ఇచ్చారు
- మీడియాతో చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్
- కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి ఓటరు జాబితా అక్రమాలపై ఫిర్యాదు చేసిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్



అమరావతి: ఓటరు జాబితాలో ఎప్పుడూ లేనన్ని అవకతవకలు చోటు చేసుకున్నాయి.. వైసీపీ ప్రభుత్వం పై ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది.. ఆ భయంతోనే విచ్చలవిడిగా దొంగఓట్లు చేరుస్తున్నారని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు విమర్శించారు. టీడీపీ-జనసేన శ్రేణులపై బైండోవర్ కేసులు పెట్టి, ఎన్నికల్లో పనిచేసుకోనివ్వకుండా అడ్డుకునే కుట్రలు చేస్తున్నారు.. సచివాలయ సిబ్బందిని, వాలంటీర్లను ఎన్నికల విధుల్లో నియమించి మొత్తం ఎన్నికల ప్రక్రియనే అపహాస్యం చేస్తారా..ప్రజాస్వామ్య పరిరక్షణకు రాజీలేకుండా పోరాడతామని చంద్రబాబు స్పష్టంచేశారు. విజయవాడలోని నోవాటెల్ హోటల్‌లో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌తో కలిసి ఓటరు జాబితా అక్రమాలపై కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ (సీఈసీ) రాజీవ్‌కుమార్‌ను కలిసి మంగళవారం చంద్రబాబు ఫిర్యాదు చేశారు. అనంతరం చంద్రబాబు, పవన్ మీడియాతో మాట్లాడారు.

### హోల్ సేల్ గా ఓటరు జాబితా మార్పు

నా సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ఎప్పుడూ చూడని విధంగా రాష్ట్రంలో అరాచకాలు జరుగుతున్నాయి. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తునారు. మాపై కేసులు విపరీతంగా పెట్టి పని చేసుకోనీయకుండా అడ్డంకులు సృష్టిస్తున్నారు. రాజకీయ పార్టీలను, కార్యకర్తలను పని చేసుకోనివ్వకపోవడమే కాకుండా వ్యవస్థలను సర్వనాశనం చేయాలని ప్రయత్నించారు. ప్రభుత్వంపై ప్రజల్లో వస్తున్న తిరుగుబాటు చూశాక హోల్ సేల్‌గా ఓటర్ల జాబితాను మార్చుతున్నారు.ఎలాగైనా గెలవాలనే దొంగ ఓట్లు నమోదు చేస్తున్నారు. ఒక్క చంద్రగిరి నియోజకవర్గంలోనే ఓటు నమోదు కోసం ఫామ్-6 కింద 1.15 లక్షల దరఖాస్తులు సమర్పించగా, అందులో 33 వేల ఓట్లు ఆమోదించారు. పనుల నిమిత్తం ఇతర నియోజకవర్గాలకు వెళ్లిన వారి ఓట్లు తొలగించారని చంద్రబాబు తప్పుబట్టారు.



### ఎన్నికల అధికారులే రక్షణ కోరే పరిస్థితి

ఒక చీఫ్ సెక్రటరీ స్థాయి అధికారి ఎన్నికల కమిషనర్‌గా ఉంటే..కేంద్రాన్ని రక్షణ కోరే పరిస్థితి రాష్ట్రంలో ఉంది. ఎన్నికల విధులకు పంపే అధికారులను దేశం మొత్తంమీద విధులు ఉత్తమంగా నిర్వహించిన వారిని తీసుకోవాలి. దేశంలో టీచర్లు, ప్రభుత్వ అధికారులు, అనుభవం ఉన్న వారిని ఎన్నికల విధుల్లో ఉపయోగించుకుంటారు.. కానీ రాష్ట్రంలో మాత్రం వాళ్లను ఎన్నికల విధులకు ఇవ్వలేమని ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వం చెప్తోంది. అధికార వైసీపీ నామినేట్ చేసిన వాలంటీర్లను ఎన్నికల విధుల్లో పెట్టుకుని తప్పుడు పనులు చేయాలని చూస్తున్నారు. బీఎల్వోలుగా గతంలో ప్రభుత్వ అధికారులు మాత్రమే ఉండేవారు. దీంతో ఎక్కడా ఒక్క తప్పు జరిగేది కాదు. విధులు సరిగా నిర్వహించకపోతే చర్యలు తీసుకునే అవకాశం ఉండేది. కానీ ఇప్పుడు 2,600 మంది సచివాలయ ఉద్యోగులైన మహిళా పోలీసులను బీఎల్వోలుగా పెట్టారు..ఇది ఆశ్చర్యకర అంశం. 83 నియోజకవర్గాల్లో బీఎల్వోలుగా మహిళా పోలీసులను పెట్టారు..ఎన్నికల విధానాలు వాళ్లకు ఎలా తెలుస్తాయని చంద్రబాబు ప్రశ్నించారు.

### స్పెషల్ సెల్ ఏర్పాటు చేయాలి

ప్రభుత్వ కార్యక్రమంలాగా 'వై ఏపీ నీడ్స్ జగన్' కు కలెక్టర్లు కూడా ప్రచారం చేస్తున్నారు. ఇప్పుడు చేసిన అరాచకం చాలక.. మళ్లీ రాతియుగంలోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. టీడీపీ-జనసేన శ్రేణులపై 7 వేల కేసుల దాకా పెట్టారు..ఒక్క పుంగనూరులో 250 మందిపై కేసులు పెట్టి జైలుకు పంపారు. తెలంగాణలో ఎన్నికలు సజావుగా జరిగాయి. ఓటరు జాబితా పర్యవేక్షణలో అవకతవకలు, బీఎల్వోల తప్పులు లేకుండా జరిగాయి. కానీ చరిత్రలో ఏనాడూ లేని విధంగా ఏపీలో ఇప్పుడు పరిస్థితులు ఉన్నాయి. ప్రజాస్వామ్యాన్ని కాపాడతాము, మీరే చూస్తారు అని కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో అవసరమైతే కేంద్ర పోలీసు పరిశీలకులను పంపాలి.. స్పెషల్ సెల్ ఏర్పాటు చేయాలి. ఎక్కిడికక్కడ పర్యవేక్షణ చేసి అవకతవకలకు ఆస్కారం లేకుండా చేయాలి. ఒక్క దొంగ ఓటు ఉన్నా..ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లి తప్పుడు పనులు ప్రతిఘటిస్తాం. కోర్టుకు వెళ్లి తప్పు చేసినవారికి శిక్షపడేలా చేస్తాం.. నాలుగు కోట్ల మంది ఓటర్లకు కేంద్ర ఎన్నికల కమిషనర్ భరోసా ఇచ్చారు..దాన్ని నమ్ముతున్నాం. ఎన్నికల కమిషన్‌పై మాకు నమ్మకం ఉందని చంద్రబాబు చెప్పారు.

### బోగస్ ఓట్లపై పోరాడేవారి కేసులు, అరెస్టులు

ఎన్నికల అధికారులు చేసే పనిని వైసీపీ నేతలు ఎలా చేస్తారు? అమెరికాలో ఉన్న వాళ్లు కూడా జన్మభూమికి వచ్చి ఓటేస్తారు..అక్కడ ఉన్నవాళ్లు ఇక్కడ ఓటేయకూడదని ఎలా చెప్తారు? ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే ఇక్కడే ఉంటారు..బయటకు ఎందుకు వెళ్తారు.? ఎన్నికల విధుల్లో సచివాలయ సిబ్బందిని తీసుకోవడం సమంజసం కాదు. తప్పు చేసిన ప్రతి అధికారిపై ఆధారాలతో ఫిర్యాదు చేశాం.. క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరాం. తిరుపతి ఉప ఎన్నికలు, పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు, 2019 లోనూ దొంగఓట్లకు పాల్పడ్డారు. అప్పుడేమీ చర్యలు తీసుకోలేదు కాబట్టి ఏమీ కాదనే ధైర్యంతో ఇప్పుడు కూడా ఉన్నారని చెప్పాం. బోగస్ ఓట్లపై పోరాడుతున్న వారిని అరెస్టు చేస్తున్నారు. చాలా మంది అధికారుల పైనా బెదిరింపులకు దిగుతున్నారు. కలెక్టర్ దగ్గర నుండి ఎస్పీలపైనా బెదిరింపులకు దిగి..లొంగకపోతే కేసులు పెడుతున్నారు. ఎన్నికల కమిషన్ ఎంత త్వరగా చర్యలు తీసుకుంటే అంత సున్నితంగా ఎన్నికలు జరుగుతాయి. ఎన్నికల కమిషన్ లేని సమయంలో కూడా నేను పోటీ చేశాను..అనాడు కూడా ఇంతటి ఘోరాలు జరగలేదని చంద్రబాబు నాయుడు అన్నారు.

### ఇంత ఘోరం ఎప్పుడూ లేదు: పవన్

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... ఏపీ ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగా జరగాలని కేంద్రం నిర్ణయం తీసుకోవడంతోనే కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రానికి వచ్చిందన్నారు. చంద్రబాబు 3 సార్లు సీఎంగా చేశారు..ప్రతిపక్ష నేతగా ఉన్నారు. ఎప్పుడూ కూడా ఇప్పుడు జరుగుతున్నన్ని అవకతవకలు జరగలేదు. వైసీపీ దొంగ ఓట్లను చేర్చుతోంది. వైసీపీ ప్రభుత్వం వచ్చాక శాంతి భద్రతలు దిగజారాయి. వ్యక్తులపై అక్రమంగా బైండోవర్ కేసులు పెడుతున్నారు. పోలీసు అధికారులను హుటాహుటిన ఒకచోట నుండి మరో చోటకు విధులు మార్చుతున్నారు. వైసీపీకి కావాల్సిన అధికారులను తెచ్చుకుంటున్నారు. వాలంటీర్ల నియామకమే ప్రజాస్వామ్య విరుద్ధం.. అలాంటప్పుడు వారిని ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలి. పారదర్శకంగా ఎన్నికలు జరక్కపోతే ప్రజాస్వామ్యం ఖూనీ అవటమే కాకుండా, హింస ఎక్కువ అవుతుంది. స్థానిక ఎన్నికల్లోనూ దళితులు నామినేషన్ వేసిన పరిస్థితి లేదు. ఎన్నికలు సజావుగా జరిగేలా చూస్తామని ఎన్నికల సంఘం హామీ ఇచ్చిందని పవన్ వివరించారు.

# పైశాచిక ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం: బాలకృష్ణ

## మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమ్మెకు సంఘీభావం

హిందూపూర్: మున్సిపల్ పారి శుధ్య కార్మికులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. మంగళవారం హిందూపురంలో మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మెకు బాలకృష్ణ సంఘీభావం తెలిపారు. రెండు వారాలుగా మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ.. సూర్యుడు ఉదయించినప్పటి నుంచి అస్తమించే వరకు పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం తగదన్నారు. జగన్ పాదయాత్రకు ముందు ఇచ్చినహామీలు ఇప్పుడు ఎందుకు అమలు చేయటంలేదని నిలదీశారు. పైశాచిక ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని మండి పడ్డారు. మహిళలకు ఎన్టీఆర్, చంద్రబాబు పెద్దపీట వేశారని చెప్పారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయా, ఈ ప్రభుత్వాన్ని ఎప్పుడు సాగనంపుదామా అని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి త్వరలోనే గుణపాఠం చెబుతామని నందమూరి బాలకృష్ణ హెచ్చరించారు.

### అంగన్వాడీలపై ఇంత వివక్ష ఎందుకు

హిందూపురం పట్టణములో అంగన్వాడీలు నిరవధిక సమ్మెకు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సంఘీభావం తెలిపారు. దాదాపు నెలరోజుల నుండి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని మహిళలు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకుండా వారిపై వివక్ష చూపడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. అండగా ఉంటాననివారికి భరోసా ఇచ్చారు. శ్రమజీవుల కష్టాలను పరిగణలోకి తీసుకొని వారిని ఆదుకునే భాద్యత ప్రభుత్వానిదేనని బాలకృష్ణ పేర్కొన్నారు.



# అధైర్యపడొద్దు... మేమున్నాం...

**- బాధిత కుటుంబాలకు భువనేశ్వరి భరోసా**

**- రూ.3 లక్షలు చొప్పున ఆర్థికసాయం అందజేత**



కర్నూలు: టీడీపీ అధినేత నారా చంద్రబాబు అక్రమ అరెస్టుతో మనస్తాపానికి గురై చనిపోయిన వారి కుటుంబాలను నారా భువనేశ్వరి మంగళ వారం పరామర్శించారు. బాధిత కుటుంబాలకు అధైర్యపడొద్దు..మేమున్నామంటూ ధైర్యం చెప్పారు. కర్నూలు జిల్లా, మంత్రాలయం నియోజకవర్గంలో భువనేశ్వరి మూడు బాధిత కుటుంబాలను పరామర్శించారు. మొదటగా పెద్దకడబూరు మండలం, పెద్దకడబూరు గ్రామంలో హరిజన గోపాల్(45) చిత్రపటానికి నివాళులు అర్పించి. కుటుంబాన్ని పరామర్శించారు. గోపాల్ గత ఏడాది సెప్టెంబర్ 30న మృతిచెందారు. గోపాల్ భార్య జయశీలమ్మ, కుటుంబ సభ్యులను భువనేశ్వరి ఓదార్చారు. బాధిత కుటుంబానికి రూ.3 లక్షలు ఆర్థికసాయం అందించారు. అనంతరం కౌతాళం మండలం, వల్లూరు గ్రామంలో వడ్డే ఈరమ్మ(50) చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈరమ్మ గత ఏడాది సెప్టెంబర్ 10న గుండెపోటుతో మరణించారు. ఈరమ్మ భర్త ఈరయ్య, కుమారులు పెద్దనాగేశు, చిన్ననాగేశు, కుటుంబ సభ్యులను భువనేశ్వరి ఓదార్చి ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబానికి రూ.3లక్షలు ఆర్థికసాయం అందించారు. అనంతరం మంత్రాలయం టౌన్, రామచంద్రనగర్ లో మిద్దిలదిన్నె రంగమ్మ(41) చిత్రపటానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. రంగమ్మ భర్త అంజినాయుడు, కుమార్తె లక్ష్మి, మనుమరాలు మల్లీశ్వరి, మనుమడు భీమేష్ లను భువనేశ్వరి ఓదార్చారు. బాధిత కుటుంబానికి రూ.3లక్షలు ఆర్థికసాయం అందించారు.

### మేమంతా ఉన్నాం తల్లీ..

మంత్రాలయం నియోజకవర్గ పర్యటనకు వచ్చిన భువనేశ్వరికి అక్కడి ప్రజలు అడుగడుగున ఘన స్వాగతం పలికారు. పూలమాలలు, పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సన్మానించారు. మీ కుటుంబానికి కష్టం వస్తే మేమంతా ఉన్నాం తల్లీ అంటూ భువనేశ్వరికి ధైర్యం చెప్పారు. మీ వెంటే మేమంటూ కలిసి నడిచారు. తనను పలకరించడానికి వచ్చిన ప్రజలు, పార్టీ శ్రేణులను భువనేశ్వరి ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. తనకు ధైర్యం చెప్పిన ప్రజలు, పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు చెప్పారు. మంత్రాలయం నియోజకవర్గం ప్రారంభం నుండి పర్యటన ముగిసేవరకు భువనేశ్వరి వెంట పార్టీ కార్యకర్తలు, జిల్లా నాయకులు, నియోజకవర్గ ప్రజలు పెద్దఎత్తున కొనసాగారు.







# జగన్ సర్కారు నిర్లక్ష్యం- "విజయనగరం"జిల్లాకు శాపం

- **అడ్డగోలు దోపిడీపై తప్ప అభివృద్ధిపై శ్రద్ధ ఏది?**
- **తోటపల్లి ప్రాజెక్టు పూర్తిచేస్తానన్న హామీ ఏమైంది?**
- **జగన్‌రెడ్డి హామీలు - నీటిమీద రాతలు - 10**

*(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)*

ఎన్నికలకు ముందు ఒక్క ఛాన్సిస్తే విజయనగరం జిల్లాను అభివృద్ధిలో పరుగులు తీయిస్తానన్న జగన్... అధికారంలోకి రాగానే ఒక్క అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టకపోగా, ప్రశాంతమైన విజయనగరంను దోపిడీ ముఠాలకు అడ్డాగామార్చారు. జగన్‌రెడ్డి సామంత రాజులు గత 4.9ఏళ్లుగా అడ్డగో లు దోపిడీపై తప్ప అభివృద్ధిపై దృష్టిసారిం చిన దాఖలాలులేవు. పాదయాత్ర సమయం లో ఉమ్మడి విజయ నగరంజిల్లాకు 50 హామీలు ఇచ్చిన జగన్... ఒక్కటంటే ఒక్కటి కూడా పూర్తిగా నెరవేర్చ లేకపోయారు. భోగాపురం ఎయిర్‌పోర్టు,రామతీర్థ ప్రాజెక్టు పూర్తిచేస్తానని చెప్పి పట్టిం చుకోలేదు.గోస్తనీ, చంపావతి నదు ల అనుసంధానం హామీని అటకె క్కించారు.రామభద్రపురం పెద్దగెడ్డ ప్రాజెక్టు పూర్తిచేస్తా నని, సాలూరు పట్టణంలో బైపాస్ నిర్మిస్తానని ఇచ్చిన హామీలు నీటిమూటలే అయ్యాయి.పాలేరు నదిపై గణేష్ పురంవద్ద డ్యామ్ కట్టిస్తానని, స్వర్ణముఖి నదిపైన, చిట్టి గెడ్డపై వంతెనలు కట్టిస్తానన్న హామీలను గాలికొదిలే శారు. మాటతప్పి, మడమతిప్పిన జగన్‌కు తగిన గుణ పాఠం చెప్పేందుకు ఉమ్మడి విజయనగరం ప్రజలు రెడీగా ఉన్నారు. అబద్దాలు, మోసం, వంచెనకు ప్రతి రూపమైన జగన్ విజయ నగరం అభివృద్ధిపై ఏనా డు దృష్టిపెట్టిన పాపాన పోలేదు.పరిశ్రమలు తెచ్చి ఉద్యో గాలిస్తానన్న చెప్పిన జగన్మోసపురెడ్డి మాయ మాట లకు బలైన యువత పొట్ట చేతబట్టుకొని సుదూర ప్రాంతాలకు వలసవెళ్లాల్సిన దుస్థితి కల్పించారు.




**విజయనగరం జిల్లా**

మొత్తం హామీలు - 50
పూర్తిగా అమలైనవి - 0
పాక్షికంగా అమలైనవి - 1
పూర్తిగా అమలు కానివి - 49
అమలుచేసిన హామీలశాతం- 2%
అమలు చేయని హామీల శాతం - 98%

| క్రసం. | జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ | అమలు స్థితి |
|---|---|---|
| | **శృంగవరపుకోట - 26.09. 2018** | |
| 1 | జూట్ మిల్లులు, ఫెర్రో అల్లాయిస్, స్పిన్నింగ్ మిల్లులు,చక్కెర మిల్లులు,పాలిషింగ్ యూనిట్లు తెరిపిస్తా | అమలు కాలేదు |
| 2. | రామతీర్థసాగర్ ప్రాజెక్టును పూర్తి చేస్తా | అమలు కాలేదు |
| 3. | నెల్లిమర్ల జూట్ మిల్లు దగ్గర పేదల గుడిసెలకు నేను అండగా ఉంటా | అమలు కాలేదు |
| 4. | మన ప్రభుత్వం రాగానే దళారీ వ్యవస్థను రద్దు చేస్తా | అమలు కాలేదు |
| 5. | తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్టు పూర్తిచేస్తా | అమలు కాలేదు |
| 6. | భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తా | అమలు కాలేదు |
| 7. | శృంగవరపు కోట ప్రజలకు ఉచితంగా ఇసుక ఇస్తా | అమలు కాలేదు |
| 8. | భోగాపురం ఎయిర్‌పోర్టు పూర్తి చేస్తా | అమలు కాలేదు |
| | **చీపురుపల్లి - 10.10. 2018** | |
| 9. | గోస్తని, చంపావతి నదులను అనుసంధానిస్తా | అమలు కాలేదు |
| 10. | చీపురుపల్లి ఆసుపత్రిలో గైనకాలజిస్టుని నియమిస్తా | అమలు కాలేదు |
| 11. | పాఠశాలలో కంప్యూటర్లు ఏర్పాటుచేస్తా | అమలు కాలేదు |
| | **గజపతినగరం - 11.10. 2018** | |
| 12. | తోటపల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తా | అమలు కాలేదు |
| 13. | గజపతినగరానికి బైపాస్ రోడ్డు వేయిస్తా | అమలు కాలేదు |
| 14. | దత్తిరాజేరు మండలంలో 36 గ్రామాలకు తాగు నీరందించేందుకు రూ.23 కోట్ల నాబార్డు నిధులతో పనులు చేస్తా | అమలు కాలేదు |
| 15. | గజపతినగరంలో సామాజిక ఆసుపత్రిని 100పడకల ఆస్పత్రిగా మారుస్తా | అమలు కాలేదు |
| 16. | తాగునీరు, సాగునీరు ఇస్తా | అమలు కాలేదు |
| 17. | మెంటాడలో వలసలు లేకుండా చేస్తా | అమలు కాలేదు |
| 18. | పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహిస్తా | అమలు కాలేదు |
| 19. | ఏఎన్ఎంల ఉద్యోగాలు క్రమబద్ధీకరిస్తా | అమలు కాలేదు |
| 20. | ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేస్తా | అమలు కాలేదు |
| | **బొబ్బిలి - 17.10. 2018, 23.10.2018** | |
| 21. | రామభద్రపురం పెద్దగెడ్డ ప్రాజెక్టు పూర్తి చేస్తా | అమలు కాలేదు |
| 22. | మరడాంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తా | అమలు కాలేదు |
| 23. | మంగళసూత్రాల తయారీ హక్కు స్వర్ణ కారులకే | అమలు కాలేదు |
| 24. | పెద్దగెడ్డ కాలువను పాచివలస వరకు తీసుకొస్తా | అమలు కాలేదు |
| 25. | మధువాడలో ఆంధ్ర కాల్వ పునరుద్ధరిస్తా | అమలు కాలేదు |
| 26. | విజయనగరాన్ని ఆర్థికంగా ముందుకు తీసుకెళ్తా | అమలు కాలేదు |
| 27. | గొల్లాది వద్ద వేగవతి నదిపై బ్రిడ్జి నిర్మిస్తా | అమలు కాలేదు |
| 28. | బొబ్బిలి నియోజకవర్గంలో ఇళ్లులేని ప్రతి ఒక్కరికి ఇళ్లు కట్టిస్తా | అమలు కాలేదు |
| 29. | బొబ్బిలిలో మంగనీస్, మైనింగ్ అక్రమ తవ్వకాలు జరగకుండా చూస్తా | అమలు కాలేదు |
| 30. | తిత్లీ తుఫాను వల్ల నష్టపోయిన గ్రామాలకు వెళ్లి 50రోజులు పాటు పర్యటిస్తా | అమలు కాలేదు. |
| 31. | విద్యుత్, పెట్రోల్, డీజిల్, ఆర్టీసీ ఛార్జీలు, ఇంటి పన్నులు, స్కూళ్లు, కాలేజీ ఫీజులు, అన్నీ రద్దు చేస్తాం. మద్యాన్ని నిషేధిస్తాం. | అమలు కాలేదు |
| 32. | సాలూరు పట్టణంలో బైపాస్ నిర్మిస్తా | అమలు కాలేదు. |
| | **సీతారామపురం - 21-10-2018** | |
| 33. | శ్రీలక్ష్మీ శ్రీనివాస జూట్ మిల్లును తెరిపిస్తా | అమలు కాలేదు |
| | **రామభద్రపురం - 22-10-2018** | |
| 34. | కిరోసిన్ ఆయిల్ ఇంజిన్ల సరఫరా పునరుద్ధరిస్తా | అమలు కాలేదు |
| 35. | పెద్దగెడ్డ రిజర్వాయర్‌ను నాయుడువలస దాకా పొడిగిస్తా | అమలు కాలేదు |
| 36. | జిన్నవలస నుంచి ఏడు గిరిజన గ్రామాలకు రోడ్డు ఇతర మౌలిక వసతులు కల్పిస్తా | అమలు కాలేదు |
| | **సాలూరు - 24-10-2018** | |
| 37. | రూ.150కి అన్ని చానళ్లతో కేబుల్ కనెక్షన్ వచ్చేలా చేస్తా | అమలు కాలేదు |
| 38. | కూర్మరాజుపేట ప్రాంతానికి సాగునీరు ఇచ్చేలా చర్యలు చేపడతా | అమలు కాలేదు |
| 39. | వన్యకుల క్షత్రియులకూ ఒక కార్పోరేషన్ ఏర్పాటు చేస్తా. | అమలు కాలేదు |
| 40. | సాలూరు మోటర్ వర్కర్స్ యూనియన్ నేతలకు పనికి తగ్గ వేతనం ఇప్పిస్తా | అమలు కాలేదు |
| 41. | పాలేరు నదిపై గణేష్‌పురం వద్ద డ్యామ్ కట్టిస్తా | అమలు కాలేదు |
| | **పార్వతీపురం - 15-11-2018** | |
| 41. | స్వర్ణముఖి నదిపై బ్రిడ్జి కట్టిస్తా | అమలు కాలేదు |
| 42. | చిట్టిగెడ్డపై వంతెన కట్టిస్తా | అమలు కాలేదు |
| | **కురుపాం - 21-11-2018** | |
| 43. | గిజబ గ్రామంలో అరటి రైతులకు న్యాయం చేస్తా | అమలు కాలేదు |
| 44. | పూర్ణపాడు, లాబేసు గ్రామాల మధ్య వంతెన కడతా | అమలు కాలేదు |
| 45. | కురుపాం మండలంలో గుమ్మిడిగడ్డపై మినీ రిజర్వాయర్ కడతా | అమలు కాలేదు |
| 47. | నాగావళి నదిపై చిన్న వంతెన కడతా | అమలు కాలేదు |
| 48. | ఏ అప్లికేషన్ పెట్టుకున్నా 72 గంటల్లో అందిస్తా | పాక్షికంగా అమలు |
| 49. | వంగెరగెడ్డ మీద మినీ రిజర్వాయర్ నిర్మిస్తా | అమలు కాలేదు |
| 50. | లచ్చయ్యపేట ఫ్యాక్టరీని ప్రారంభిస్తా | అమలు కాలేదు |

# స్వర్ణయుగం సాధిద్దాం

## తనతో కలిసి రావాలని ఆళ్లగడ్డ రా.. కదలిరా సభలో ప్రజలకు చంద్రబాబు పిలుపు

- భస్మాసురుడు లాంటి జగన్ వచ్చాకే ప్రజలకు కష్టాలు
- జగన్‌కు తెలిసింది రద్దులు, గుద్దులు, నొక్కుడు, బొక్కుడే
- సొంత చెల్లికి ఆస్తివ్వకుండా తరిమేసిన జగన్.. మాపై ఆరోపణలు చేస్తున్నాడు
- ఇరిగేషన్ ను నిర్వీర్యం చేసిన సీమ ద్రోహి జగన్
- పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి సీమను సస్యశ్యామలం చేస్తా
- జనసునామీని చూసి తాడేపల్లి పిల్లిలో వణుకు



ఆళ్లగడ్డ: జగన్ తీసుకొచ్చిన రాతియుగం కావాలో.. టీడీపీ పాలనతో స్వర్ణయుగం కావాలో ప్రజలు నిర్ణయించుకోవాలని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. బంగారు భవిష్యత్ కోసం టీడీపీ- జనసేన ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టాలన్నారు. నంద్యాల జిల్లా, ఆళ్లగడ్డలో మంగళవారం నిర్వహించిన రా.. కదలిరా సభలో చంద్రబాబునాయుడు ప్రసంగిస్తూ శ్రీశైలం మల్లన్న కొలువైన జిల్లా ఉమ్మడి కర్నూలు జిల్లా అన్నారు. బ్రిటీష్ వారి గుండెలో రైళ్లు పరుగెత్తించిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పుట్టినగడ్డ ఇది. ఆర్థిక సంస్కరణల పితామహుడు పీవీ నరసింహారావు వంటి మహనీయులు ప్రాతినిధ్యం వహించిన గడ్డ ఇది. ఎన్టీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది జనవరి 9నే.. తెలుగు జాతికి దశ, దిశ నిర్దేశించిన ఈ రోజు పండుగ రోజు. ఈ సభకు వచ్చిన జనసునామీని చూసి తాడేపల్లి పిల్లి వణికిపోతోంది. వచ్చే ఎన్నికల్లో నంద్యాల పార్లమెంట్ లో 7అసెంబ్లీ స్థానాలు గెలుస్తాం. వైసీపీ 5 ఏళ్ల పాలన పేదలకు శాపంగా మారింది. పేద వారు నిరుపేదలుగా, యువత నిరుద్యోగులుగా మిగిలిపోయారు. నాకు అధికారం కొత్త కాదు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేశా. 47 ఏళ్ల నుంచి ఎమ్మెల్యేగా ఉన్నా. నా తపనంతా తెలుగుజాతి అభివృద్ధి కోసమే. రాక్షసులకు అధికారం ఇవ్వటం వల్లే నేడు రాష్ట్రానికి ఈ దుస్థితి. తనకు వరమిచ్చిన వారినే నాశనం చేయాలనుకున్న భస్మాసురుడు మాదిరిగా జగన్‌రెడ్డి తయారయ్యాడు. ముద్దులు పెట్టి మీ నెత్తిమీద చెయ్యి పెడితే మురిసిపోయి ఓట్లేశారు. నేడు కష్టాలు పడుతున్నారు. ఈ సైకో రాష్ట్రాన్ని అన్ని విధాల నాశనం చేశాడు. రద్దులు, గుద్దులు, నొక్కుడు, బొక్కుడు, కూల్చివేతలు, దాడులు, అక్రమ కేసులు తప్ప జగన్‌కి ఏమీ తెలియవు. ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంస పాలనకు శ్రీకారం చుట్టాడు. ఒక్కసారి కదా అని కరెంట్ వైర్ పట్టుకుంటే షాక్ కొడుతుందని నాడే చెప్పాను. నా మాట మీరు వినలేదు. అందరికీ కష్టాలు వచ్చాయి, ఈ ప్రభుత్వంలో అందరూ బాధితులే అని చంద్రబాబు అన్నారు.

### టీడీపీ హయాంలోనే కర్నూలు జిల్లా అభివృద్ధి

కర్నూలుజిల్లాలో టీడీపీ హయాంలో రూ.365 కోట్లతో జైన్ ఇరిగేషన్‌కి శ్రీకారం చుట్టాం. అదివస్తే మొక్కల పెంపకం, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు వంటివి వచ్చేవి. దాన్ని నిర్వీర్యం చేశారు. నందికొట్కూరులో రూ.650 కోట్లతో మెగా సీడ్ పార్క్ ఏర్పాటుకు కృషి చేశాం...అది వచ్చి ఉంటే ప్రపంచం మొత్తానికి విత్తన సరఫరా కేంద్రంగా నంద్యాల ఉండేది.దాన్ని నాశనం చేశారు.ఎమ్మిగనూరులో టెక్స్‌టైల్ పార్క్‌కి శంకుస్థాప న చేస్తే దాన్ని నిలిపేశారు. ఓర్వకల్లులో 15నెలల్లోనే ఎయిర్‌పోర్ట్ నిర్మించిన ఘనత టీడీపీది.ఇండస్ట్రియల్ టౌన్‌షిప్ ఏర్పాటు చేశాం, నేను ఉంటే కర్నూలు జిల్లా పారిశ్రామిక హబ్‌గా తయారయ్యేది.6వేల మెగావాట్ల సామర్థ్యంతో సోలార్‌పార్క్ ఏర్పాటుచేశాం. నేను విజన్‌తో ముందుకెళ్తా... జగన్‌రెడ్డి పాయిజన్‌గా మారి రాష్ట్రాన్ని నాశనం చేశాడు. రతనాల సీమను జగన్‌రెడ్డి రాళ్ల సీమగా మార్చాడని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### సీమ కోసం ఒక్క ప్రాజెక్టు అయినా కట్టాడా?

రాయలసీమకు న్యాయంచేసిన వ్యక్తి ఎన్టీఆర్. కృష్ణా మిగులు జలాలు తెలుగు గంగ ద్వారా రాయల సీమకు ఇచ్చారు. రాయలసీమలో నీళ్లుంటే హార్టికల్చర్ హబ్‌గా తయారవుంది. మన పిల్లలకు ప్రపంచాన్ని జయించే సత్తా ఉంది. పరిశ్రమలు, పెట్టుబడులు తెచ్చి యువతకు ఉపాధి కల్పిస్తాం. గతంలో రోడ్లు సరిగా ఉండేవి కాదు.నేడు నేషనల్ హైవేవచ్చింది. కర్నూలులో ఎయిర్‌పోర్ట్ కట్టాం, కడప ఎయిర్‌పోర్ట్ రన్‌వే పెంచాం. తిరుపతిని ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ చేశాం.ముచ్చుమర్రి, సిద్ధాపురం, పులకుర్తి, గోరుకల్లు, పులికనుమ, అవుకు టన్నెల్ పూర్తిచేశాం. అలగనూరు ప్రాజెక్టుకు మరమ్మతులు చేయలేని దద్దమ్మ ప్రభుత్వం ఇది. టీడీపీ అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లో ఆలగనూరు ప్రాజెక్టుకు మరమ్మతులు చేస్తాం. జగన్‌రెడ్డి రాయల సీమ కోసం ఒక్క ప్రాజెక్టు అయినా కట్టాడా? టీడీపీ 5ఏళ్లపాలనలో రాయలసీమలో ఇరిగేషన్ కోసం రూ.12,454 కోట్లు ఖర్చు చేస్తే దానిలో కనీసం 25శాతం కూడా ఈ ప్రభుత్వం ఖర్చు పెట్టలేదు. ఇలాంటి వ్యక్తి రాయసీమను ఉద్ధరిస్తాడా అని చంద్రబాబు ప్రశ్నించారు.

### భూ రికార్డులు తారుమారుతో అమ్ముకునే ప్రయత్నం

జగన్ రాయలసీమ ద్రోహి. నేను ముఖ్యమంత్రి అయిన మొదటి రోజునే ముచ్చుమర్రి లిఫ్ట్ ఇరిగేషన్ ఫైనలైజ్ చేశాం. పట్టిసీమ ద్వారా కృష్ణాడెల్టాకు నీళ్లిచ్చి, అవిధంగా ఆదాచేసిన 120టీఎంసీలు శ్రీశైలం ద్వారా రాయలసీమకు ఇచ్చాం. గోదావరి నీళ్లు నాగార్జున సాగర్‌కుడి ప్రధాన కాలువకి తీసుకొచ్చి రాయలసీమకు 350 టీఎసీంల నీళ్లు ఇవ్వాలన్నది నా కల. అది వచ్చి ఉంటే కరువు ఉండేది కాదు. నల్లమలలో ఒక టన్నెల్ ఏర్పాటు చేసి గోదావరి నీళ్లు నేరుగా నాగార్జున సాగర్ ద్వారా బనకచర్లకు తీసుకురావలన్నది నా ఆలోచన. ఆ నీళ్లు అక్కడ నుంచి హంద్రీ నీవా, తెలుగంగ, ఎస్ఆర్బీసీ, కేసీ కెనాల్ కు మళ్లించటం ద్వారా రాయలసీమ సస్యశ్యామలం అవుతుంది. కానీ ఆఆలోచన ఈ ముఖ్యమంత్రికి ఉందా? టీడీపీ హయాంలో రాయలసీమలో 10లక్షల ఎకరాలకు 90శాతం డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చాం. జగన్‌రెడ్డి ఒక్క ఎకరాకైనా డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చారా? నేడు సీమలో 4లక్షల ఎకరాల్లో హార్టికల్చర్ తగ్గిపోయింది. మీతాతలు, తండ్రులు ఇచ్చిన భూమిపై ముఖ్యమంత్రి బొమ్మ ఏంటి? ఆయనేమైనా మీ తాత తరుపు బంధువా? మీ భూముల రికార్డులు తారుమారు చేసి అమ్ముకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ అమలైతే అనేక ఇబ్బందులు వస్తాయని చంద్రబాబు హెచ్చరించారు.

### ప్రభుత్వ వేధింపులతో పారిపోయిన పరిశ్రమలు

జగన్‌రెడ్డి కమీషన్ల కక్కుర్తితో పరిశ్రమలను, పెట్టుబడులను తరిమేశారు. ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ అన్నారు.. ఇచ్చారా? మెగా డీఎస్సీ అన్నారు. ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదు.ఒక్కరికైనా ఉద్యోగం వచ్చిందా? మళ్లీ జాబు రావాలంటే బాబురావాలి. ఈప్రభుత్వ వేధింపులతో అమరరాజా,జాకీ కంపెనీలు పారిపోయాయి.

నా హయాంలో కియా పరిశ్రమ తెచ్చి వేల మంది యువతకు ఉపాధి కల్పించాం. కార్బన్,డిక్సన్,అపోలో టైర్స్ వంటి అనేక కంపెనీలు తెచ్చా. నేడు ఒక్క పరిశ్రమైనా తెచ్చారా? తిరుపతిని ఆటోమొబైల్ హబ్ చేయాలని అనేక కంపెనీలు తెచ్చా. నేను గెలిచి ఉంటే కడప స్టీల్ ఫ్యాక్టరీ పూర్తి అయ్యేది. జగన్‌రెడ్డి స్టీల్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేసి గాలికొదిలారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక స్టీల్‌ప్లాంట్ పూర్తిచేస్తాం. తిరుపతిలో ఐఐటీ, ఐసీఆర్, అనంతపురంలో సెంట్రల్ వర్సిటీ, కర్నూలులో ఉర్దూ యూనివర్సిటీ, త్రిపుల్ ఐటీ ఏర్పాటు చేసిన ఘనత టీడీపీదే. ప్రస్తుతం దేశంలోనే అత్యధికంగా ఏపీ 24శాతం నిరుద్యోగితతో కొట్టుమిట్టాడుతోంది. విదేశీ పెట్టుబడుల్లో వెనుకబడి ఉన్నాం. యువత భవిష్యత్తుకు నాదీ గ్యారంటీ. టీడీపీ-జనసేన జెండా పట్టుకుని ప్రజల్లో యువత చైతన్యం తేవాలి. రాయలసీమకు నీళ్లు తెచ్చి, యువతకు ఉద్యోగాలు ఇస్తేనే ఈ ప్రాంతం రతనాల సీమగా మారుతుంది. అదే నాధ్యేయం. మీపిల్లలకు ఉద్యోగాలు రావాలంటే నాతో కలిసి నడవాలి. నేను అందరివాడిని.. అదే నా ప్రత్యేకత అని చంద్రబాబు అన్నారు.

### వైసీపీ పాలనతో అన్ని వర్గాలకు దెబ్బ

వైసీపీ పరిపాలనలో అన్నివర్గాల ప్రజలు దెబ్బ తిన్నారు. నంద్యాలజిల్లాలో రెడ్లకు ఏమైనా న్యాయం జరిగిందా? బీసీలకు 5ఏళ్లలో రూ.75వేల కోట్లు ఖర్చు చేస్తా నన్నాడు చేశాడా? సబ్ ప్లాన్ ఏమైంది? ఒక్కరికైనా బీసీ కార్పొరేషన్ ద్వారారుణం ఇచ్చారా? బీసీ రిజర్వేషన్లు తగ్గించి 16,500మందికి స్థానిక సంస్థల్లో పదవులు దూరం చేశారు. బీసీలకు ఉద్దేశించిన 30సంక్షేమ పథకాలు రద్దుచేశారు. రేపల్లెలో అమర్నాథ్‌గౌడ్ అనే విద్యార్థిని పెట్రోల్ పోసి తగులపెట్టారు. ప్రొద్దుటూరులో నందం సుబ్బయ్య అనే బీసీ నేతను హత్య చేశారు. అయినా నిందితులపై చర్యలు లేవు. దళిత యువకుడిని చంపి డోర్ డెలివరీ చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంత బాబును ఊరేగిస్తారా? ముఖ్యమంత్రి పక్కన కూర్చో బెట్టుకుంటారా? వేధింపులు తట్టుకోలేక నంద్యాలలో అబ్దుల్ సలాం అనే మైనారిటీ కుటుంబం ఆత్మహత్యకు పాల్పడింది. ఇలాంటి ఘటనలు రాష్ట్రంలో కోకొల్లలుగా ఉన్నాయి. రాష్ట్రంలో ఎవరికీ రక్షణ లేదు.టీడీపీ హయాంలో దళితులకు భూములుకొనిచ్చాం. 27సంక్షేమ పథకాలు అమలుచేశాం. 27 ఏళ్ల క్రితమే ఎస్సీ వర్గీకరణచేసి మాల, మాదిగలకు న్యాయం చేసిన పార్టీ టీడీపీ. కేంద్రం కూడా ఇప్పుడు ఎస్సీ వర్గీకరణకు చర్యలు తీసుకుంటోందని చంద్రబాబు చెప్పారు.

### దోపిడిదారులుగా వైసీపీ ఎమ్మెల్యేలు

ఆళ్లగడ్డ ఎమ్మెల్యే బిజేంద్రనాథ్‌రెడ్డి అవినీతిలో బిజీ బిజీ ఉన్నాడు. అన్నం తినడం మానేసి ఇసుక, ఎర్ర మట్టి, రేషన్ బియ్యం తింటున్నాడు. ఆయన్ను మార్చే ధైర్యం జగన్‌కి లేదు. నంద్యాల ఎమ్మెల్యే ఆదివారం మాత్రమే అందుబాటులో ఉంటాడు. ఆయన నేషనల్ హైవేను అష్టవంకర్లు తిప్పి తన భూములకు రేట్లు పెంచుకున్నారు. పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాం భూపాల్ రెడ్డి కలెక్షన్ కింగ్. కర్నూలు గ్రావెల్ ఫీల్డ్‌గా (కేజీఎఫ్)గా మార్చారు. 500ఎకరాల జగన్నాథ గట్టు భూముల్ని కొట్టేశారు. శ్రీశైలం ఎమ్మెల్యే చక్రపాణి రెడ్డి కన్నుపడ్డ వెంచర్లను కబ్జా చేస్తున్నారు. బనగానపల్లెలో ఎమ్మెల్యే రామిరెడ్డి బ్రహ్మంగారు కాలజ్ఞానంరాసిన రవ్వల కొండను సైతం మింగేశారు.నందికొట్కూరులో ఎమ్మెల్యే దళితుడుకాబట్టి సీటివ్వరంట..మిగతా ఆరుగురు కథేంటి? వాళ్లు ప్రజల సొమ్మును దోచుకోలేదా? బుగ్గన పిట్ట కథల మంత్రి..సినిమాల్లో నాగభూషణం మాదిరి కమ్మగా మాట్లాడి చేయాల్సిన అవినీతి అంతా చేస్తాడని చంద్రబాబు దుయ్యబట్టారు.

### టీడీపీ అధికారంలోకి వచ్చాక జిల్లాకు మహర్దశ

టీడీపీ అధికారంలోని రాగానే ఓర్వకల్లు మండలంలో మల్లిఖార్జున రిజర్వాయర్, తెలుగునాడు ఫీడర్ ఛానల్ పూర్తిచేస్తాం. డోన్, పత్తికొండ చెరువులకు నీరు నింపే ప్రాజెక్టు పూర్తి చేస్తాం. వేదవతి పూర్తి చేస్తాం. సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్‌కి ఈ ప్రభుత్వం కనీసం కరెంట్ బిల్లులు కట్టడంలేదు. దీన్ని చక్కదిద్దుతాం. మిద్దూరు లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తిచేస్తాం. నందికొట్కూరుకు పరిశ్రమలు తెస్తాం. బనగానపల్లిలో పెద్దబొబ్బర్ల ఎత్తిపోతల పథకం పూర్తిచేస్తాం. కుందూనదిపై చెక్ డ్యాంలు నిర్మిస్తాం. నాపరాయి పరిశ్రమలను ఆదుకుంటాం. బనగానపల్లె కోవెలకుంట బైపాస్ రోడ్డువేస్తాం. ఉమ్మడి కర్నూలు జిల్లాను ఇండస్ట్రియల్ హబ్‌గా మార్చుతాం. హైకోర్ట్ బెంచ్ ఏర్పాటుచేస్తాం. హంద్రీనీవా, గాలేరు నగరి పూర్తిచేస్తాం. తుంగభద్ర, హెచ్ఎల్సీ, ఎల్.ఎల్.సీ కాలువలు ఆధునీకరణ చేస్తాం. గండ్రేవుల ప్రాజెక్టును పూర్తి చేస్తాం. ఆర్టీఎస్ కుడికాలువ పూర్తిచేసి వాటర్ గ్రిడ్ ద్వారా ఇంటింటికి నీరిస్తాం. 90 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు ఇస్తాం. అంగన్వాడీలకు జీతాలు పెంచమంటే ఉద్యోగాలు తీసేస్తామని బెదిరిస్తారా? టీడీపీ అధికారంలోకి రాగానే అంగన్వాడీలకు న్యాయం చేస్తామని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు.



### సొంత చెల్లికి ఆస్తివ్వకుండా గొడవలు పెట్టుకుని.. మాపై ఆరోపణలా?

జగన్, షర్మిల గొడవ పడి మాపై విమర్శలు చేస్తున్నారు. జగనన్న వదిలిన బాణం ఇప్పుడు ఎక్కడ తిరుగుతోంది? తోడబుట్టిన చెల్లికి ఆస్తి ఇవ్వకుండా గొడవలు పెట్టుకుని మాపై ఆరోపణలు చేస్తున్నారు. సొంత బాబాయి వివేకాను హత్య చేసి అనేక డ్రామాలు ఆడారు.వివేకా కుమార్తెపైన, సీబీఐ అధికారులపైనా కేసులు పెట్టారు. వైఎస్ మరణంపై రిలయన్స్ కంపెనీపై ఆరో పణలు చేసిన జగన్,అధికారంలోకి వచ్చాక ఆ కంపెనీ మనిషికే రాజ్యసభ సీటు ఇచ్చారని చంద్రబాబు విమర్శించారు.

నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో మంగళవారం జరిగిన 'రా..కదలిరా' సభకు జనం పోటెత్తారు. సునామీలా ఎగిసిపడిన జనసందోహాన్ని ఉత్సాహపరుస్తూ, ఉద్రుతలూగిస్తూ టీడీపీ అధినేత చంద్రబాబు ప్రసంగం సాగింది. టీడీపీ హయాంలోనే కర్నూలు జిల్లా అభివృద్ధి అంటూ చంద్రబాబు ప్రస్తావించినప్పుడు కార్యకర్తలు, అభిమానుల హర్షధ్వానాలతో సభాప్రాంగణం మారుమోగింది. రాష్ట్రానికి స్వర్ణయుగం తెచ్చుకుందాం.. నాతో కలిసి వస్తారా అని చంద్రబాబు అడిగినప్పుడు లక్షలాదిమంది వస్తాం అంటూ ఆమోదం తెలిపారు. ఈ జనసునామీని చూస్తుంటే నంద్యాల పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లోనూ టీడీపీ విజయం ఖాయంగా కనిపిస్తోందని చంద్రబాబు అన్నప్పుడు సభికులు ఈలలతో మోత పుట్టించారు. చంద్రబాబు ప్రసంగానికి అడుగడుగునా మంచి స్పందన లభించింది.






























# జగన్ వేటు దళిత ఎమ్మెల్యేలపైనేనా : వర్ల

**ఈ సీఎం దళిత ద్వేషి ● చెట్టుమీద పిట్టలు ఎగిరిపోయినట్లుగా వైసీపీ లో నుంచి ఎమ్మెల్యేలు లేచిపోతున్నారు**

**ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలా వైసీపీ ● 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం నిర్మిస్తే దళితులకు చేసిన ద్రోహాలు, పాపాలన్నీ పోతాయా**



అమరావతి: చెట్టుమీద పిట్టలు ఎగిరిపోయినట్లుగా వైసీపీ లో నుంచి ఎమ్మెల్యేలు లేచిపోతున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఎద్దేవా చేశారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ మార్చాల్సింది ఎమ్మెల్యేలను కాదు, జగన్నే అన్నారు. 12 మంది దళిత శాసనసభ్యుల్ని నియోజకవర్గాలు మార్చడం అవివేకం, వారిని రాజకీయాల్లో స్థిరపడకుండా చేయడంలో భాగమే ఇది. అదే నియోజకవర్గంలో మరోసారి పోటీ చేయడానికి దళితులు సమర్థులు కారా? జగన్ మాటలు నమ్మి అత్యుత్సాహంతో ఓట్లు వేసిన దళితుల్ని జగన్ అడుగడుగునా అవమానిస్తున్నారు. మేము వైసీపీలో ఉండబోమని ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేస్తున్నారు. గతంలో ఒకసారి వయసులో పెద్దవాడైన దళితుడు ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి తిరుపతి బహిరంగ సభలో చేతులు కట్టుకొని నిలబడితే, వేదికపై కుర్చీలలో రెడ్లు కూర్చొని దళితుల్ని తీవ్రంగా అవమానించారు. అదే విధంగా మరో సందర్భంలో దళిత మంత్రి పినిపే విశ్వరూప్ కు సీటు ఇవ్వకుండా మోకాళ్లపై నిలబెట్టడం వైసీపీలో దళితులకిచ్చే గౌరవాన్ని తెలియజేస్తోంది. మేకల్నే బలిస్తారు, పులులను కాదు అని అంబేద్కర్ ఏనాడో చెప్పారు, అందుకే 12 మంది దళిత ఎమ్మెల్యేలను బదిలీ చేశారు. అంబేద్కర్ పై జగన్ కు చిత్తశుద్ధి లేదు, ఉంటే విదేశీ విద్య పథకానికి అంబేద్కర్ పేరు తీసి జగన్ పేరు పెట్టుకోరు. డాక్టర్ అంబేద్కర్ పేరు తీసేసి, జగన్ పేరు పెట్టినప్పుడు దళిత నాయకులకు రక్తం సల సల కాగాల్సింది. ఇది సరికాదని ఎంపీలుగానీ, ఎమ్మెల్యేలు గానీ, మంత్రులుగానీ, డిప్యూటీ సీఎంగానీ చెప్పి ఉండాల్సిందని వర్ల అన్నారు.

### జగన్ మళ్లీ అధికారంలోకి రావడానికి ప్రజలు ససేమిరా ఇష్టపడడంలేదు

జగన్ మళ్లీ అధికారంలోకి రావడానికి ప్రజలు ఇష్టపడటంలేదని జగన్ గ్రహించారు. జగన్ పెట్టిన ఒక ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి వైసీపీ అని పేరు పెట్టుకున్నాడు. ఆ కంపెనీలో పనిచేసేవారే ఎమ్మెల్యేలు, ఎంపీలు. ఈ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలలో స్టోర్ డిపార్టుమెంటు వారిని తీసి హెచ్ఆర్డీలో పెడతారు, హెచ్ ఆర్ డీ వారిని సేల్స్ లోకి మార్చినట్లుగా జగన్ ఎమ్మెల్యేలను మారుస్తున్నారు. కంపెనీ ఛైర్మన్, సీఈవో, మేనేజింగ్ డైరెక్టర్ లు కంపెనీలోనివారిని ఎలాగంటే అలా ట్రాన్స్ఫర్లు చేస్తుంటారు. వైసీపీ కూడా అలాగే కంపెనీ అనుకొని ఆ విధంగా మారుస్తున్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలను బదిలీలు చేయడం మొదటిసారి చూస్తున్నాం. ఏం చేయాలో తోచక అయోమయంలో జగన్ ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటున్నాడు. పార్టీని నడపడంలో అతను పూర్తిగా వైఫల్యం చెందాడు. దీనికి నిదర్శనమే ఈ ఎమ్మెల్యేల తిరుగుబాటు. వైఎస్సార్ పార్టీ (ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ)లో ఉండటానికి ఎమ్మెల్యేలు ఇష్టపడటంలేదు. మారాలనుకుంటున్నారు. 174 మంది అభ్యర్థులను కాకుండా మార్చాల్సింది జగన్నే అని వర్ల విమర్శించారు.

వెంటనే జగన్మోహన్ రెడ్డిని ట్రాన్స్ ఫర్ చేయాలి. అందుకు ప్రజలు కూడా సిద్ధంగా ఉన్నారు. జగన్ సీఎం పదవికి అర్హుడు కాదు. రాబోయే రోజుల్లో ప్రతిపక్ష హోదా కూడా దక్కదని జగన్ తెలుసుకున్నాడు. ఈ విషయాన్ని వైసీపీ నాయకులే చెబుతున్నారని వర్ల అన్నారు.

### రాజ్యాంగాన్ని ధిక్కరించే అధికారం జగన్‌కు లేదు

రాజ్యాంగాన్ని ధిక్కరించే అధికారం జగన్ కు లేదు. జగన్ అబద్ధపు, అసత్యపు మాటలు విని, దొంగ వాగ్దానాలను నమ్మి దళితులు ఎగిరెగిరి ఓట్లు వేసి గెలిపించి ముఖ్యమంత్రిని చేశారు. గెలిచిన తరువాత దళితుల్ని అవమానాలకు గురిచేయడమే జగన్ లక్ష్యంగా పెట్టుకున్నట్లున్నారు. దళితులన్ని ఇనుప పాదాల కింద వేసి తొక్కేయడమే జగన్ లక్ష్యమా? దళితుడు నాయకుడిగా స్థిరపడడం జగన్‌కు ఇష్టంలేదు. జగన్‌కు దళితులపై ఒక రకమైన ఈర్ష్యాభావాలున్నాయి. దళితులందరూ ఆయన పాదాల కింద నలిగి ఉండాలనుకోవడం సరికాదు. అత్యుత్సాహంతో జగన్‌కు ఓట్లు వేసి గెలిపించిన దళితులు ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలి. 29 ఎస్సీ రిజర్వుడ్ స్థానాల్లో ఆ వర్గాలకు చెందిన వారినే అభ్యర్థులుగా పెట్టాలని రాజ్యాంగం నిర్దేశిస్తోంది కాబట్టి సరిపోయింది.. లేదంటే వారిని జగన్ మార్చేసేవారని వర్ల రామయ్య అన్నారు.

### తెలుగుదేశం హయాంలో దళితులు తలెత్తుకు తిరిగారు

తెలుగుదేశం హయాంలో దళితులు తలెత్తుకు తిరిగారు. జగన్ హయాంలో దళితులకు అన్నీ అవమానాలే. దళిత మినిష్టర్లు, ఎంపీలు, ఎమ్మెల్యేలు కాలం గడుపుకోవడానికే ఉన్నారు. గొప్పలు చెప్పుకుంటారు, చేసేది శూన్యం. జగన్ ప్రజా రక్షకుడు కాదు, ప్రజా భక్షకుడని కోడికత్తి శీను కేసులో స్పష్టమైంది. దళితుడైన శీనును ఐదేళ్లుగా జైల్లో మగ్గబెడుతూ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తే సరిపోతుందా? డొక్కా మాణిక్య వరప్రసాద్ తెలుగుదేశం పార్టీలో నుంచి అత్యుత్సాహంతో వైసీపీలోకి వెళ్లి అడుగడుగునా అవమానాలకు గురవుతున్నారు. గతంలో ఆందోళనలు జరిగినప్పుడు అనేక మందిపై కేసులు పెట్టారు. ఇతరులపై కేసులు తీసేసి దళితులపై ఉన్న కేసులు ఎందుకు తీసేయరు? దీనికి విశ్వరూప్, దళిత ఎమ్మెల్యేలు, ఎంపీలు, సమాధానం చెప్పాలి. దళితులపైన జగన్ మనసులో కక్ష ఉన్నట్లు కనపడుతోంది. అందుకే కక్ష తీర్చుకుంటున్నట్లున్నారు. దళిత డ్రైవర్ హత్య కేసులో ఇరుక్కుని జైలుకెళ్లిన ఎమ్మెల్సీ అనంతబాబు విడుదలైతే సిగ్గు, శరం లేకుండా అతన్ని సన్మానించారు. పాలాభిషేకం చేశారు. జగన్ మీటింగ్ లలో పెద్ద పీట వేశారు. ఇది ఎంతవరకు సబబని వర్ల ప్రశ్నించారు.

### 16 నెలలు జైల్లో ఉన్న జగన్ ఎక్కడా? ప్రపంచ మేధావి అంబేద్కర్ ఎక్కడ?

జగన్ 11 కేసులు ఉండి చంచల్ గూడ జైలులో 16 నెలల పాటు రిమాండ్ ఖైదీగా ఉన్నారు. జైలు జీవితం గడిపి వచ్చిన జగన్ ఎక్కడా? ప్రపంచ మేధావి డాక్టర్ అంబేద్కర్ ఎక్కడ? కోర్టు తీర్పు ఇస్తే ఆజన్మాంతం జైల్లో ఉండాల్సివస్తుంది. ఈ నెల 19న విజయవాడలోని స్వరాజ్ మైదానంలో డాక్టర్ అంబేద్కర్ స్మృతివనం ప్రారంభిస్తున్నామని చెబుతున్నారు.

అది ఒక వర్గం మీద కక్షగట్టి ఏర్పాటు చేశారు. జగన్మోహన్ రెడ్డికి డాక్టర్ అంబేద్కర్ మీద చిత్తశుద్ధి లేదు. రాజకీయ లబ్ధి కోసం అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టారు. దళిత డ్రైవర్ ను చంపి డోర్ డెలివరీ చేసిన వైసీపీ ఎమ్మెల్సీని జగన్ నెత్తిన పెట్టుకుంటున్నాడు. చీరాల బిడ్డ కిరణ్ కుమార్ ను మాస్క్ వేసుకోలేదని కొట్టి కొట్టి చంపారు. దళితుడనే దురుద్దేశంతోనే చంపారు. ఓంప్రతాప్ అనే దళితుడు జగన్ బ్రాండ్ మద్యం ధరలపై ప్రశ్నించినందుకు ప్రాణం తీశారు. దళిత మహిళ నాగమ్మ పశువులు మేపుకోవడానికి వెళితే వైసీపీ నాయకులు రేప్ చేసి చంపేశారు. ఈ సంఘటనపై చర్యలు శూన్యం. మాదిగ రైతుల మీద ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టారు. రైతుల్ని బేడీలు వేసి జైల్లో పెట్టారు. దళితులపై అనేక కేసులు పెట్టారు, అనేకమందిపై అత్యాచారాలు చేశారు. అంబేద్కర్ విగ్రహాలు పెట్టిస్తే చిత్తశుద్ధి ఉన్నట్లు కాదు. ఆయన ఆశయాలు పాటిస్తేనే చిత్తశుద్ధి ఉన్నట్లు. చిత్తశుద్ధి లేకుండా అంబేద్కర్ విగ్రహం పెద్దది పెడితే దళితులపై దాడులకు పాల్పడిన పాపం పోతుందా? 188 మంది దళితుల్ని పొట్టన పెట్టుకున్న పాపం 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం నిర్మిస్తే పోతుందా? అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు ఆయనపై గౌరవంతో కాదు.. రాజకీయ లబ్ధి కోసమే ఈ అగచాట్లు. నిజంగా అంబేద్కర్ పై చిత్తశుద్ధి ఉంటే అమరావతిలోని స్మృతివనాన్ని అభివృద్ధి చేసి ప్రపంచ స్థాయి "యాత్రాస్థలం"గా మార్చి ఉండాల్సిందని వర్ల అన్నారు.

---

## దళితులపై ఉన్న కేసులు ఎందుకు రద్దు చేయలేదు?

**- తెదేపా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గొట్టిముక్కల కోటేశ్వర్‌రావు**



అమరావతి: కోనసీమ జిల్లాకు అంబేద్కర్ పేరు పెట్టరాదంటూ అమలాపురంలో దళితులపై దాడులు చేసి, వారి ఆస్తులు ధ్వంసం చేసిన నిందితులపై ఉన్న కేసులను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రద్దు చేయడం దుర్మార్గమని తెదేపా ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు గొట్టిముక్కల కోటేశ్వర్‌రావు విమర్శించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ పేరును కోనసీమ జిల్లాకు పెట్టడాన్ని వ్యతిరేకించి అరాచకం సృష్టించిన వారిని జగన్ రెడ్డి వెనకేసుకురావడం దళితులను అవమానించడమేనన్నిరు. అంబేద్కర్ పేరును వద్దన్న వారి కోసం జీవోలు తీసుకొచ్చి మరీ కేసులు ఎత్తేయడం జగన్ రెడ్డి పెత్తందారి పోకడలకు నిదర్శనమన్నారు. అరాచక శక్తులపై కేసులు ఎత్తివేసిన జగన్ రెడ్డికి అంబేద్కర్‌వాదులు కనపడరా.. అంబేద్కర్ జిల్లా సాధన కోసం శాంతియుతంగా నిరసన తెలిపిన అంబేద్కర్ వాదులపై పెట్టిన అక్రమ కేసులను జగన్ రెడ్డి ఎందుకు రద్దు చేయలేదని ప్రశ్నించారు. దళితులపై దాడులు చేసిన వారిపై చర్యలు తీసుకోకుండా, ప్రశ్నించిన దళితులపై మాత్రం తిరిగి అక్రమ కేసులు బనాయించడం జగన్ రెడ్డికి అలవాటుగా మారింది. జగన్ రెడ్డి పాలన అంతా రివర్సే అని మరోసారి నిరూపించారు. దళితులపై జగన్ రెడ్డికి ఎందుకింత పక్షపాత దోరణి. నా ఎస్సీ, నా ఎస్టీ అంటూ రాగాలు తీసే జగన్‌కు దళితులకు న్యాయం చేయడంలో మాత్రం మనసెందుకు రావడం లేదు. దళితులపై జగన్ రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా దళితులపై ఉన్న కేసులను వెంటనే రద్దు చేయాలి. అంబేద్కర్‌ను అవమానించి దళితులపై దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోటేశ్వర్‌రావు డిమాండ్ చేశారు.

---

## • కుక్క కాటుకు చెప్పు దెబ్బ •

**నీలివార్త** "అబద్ధాల గురువు - బాబుకు దరువు.. జగన్ వాయిదాలంటూ దిగజారి దుష్ప్రచారం"

### నిలువెత్తు నిజం



1. నీలి మీడియా చెప్పినట్లు సీబీఐ, ఈడీ ఛార్జ్ షీట్లలో జగన్‌రెడ్డి రూ.43 వేల కోట్ల అవినీతి నిజం కాకపోతే కోర్టు విచారణకు హాజరై ఎందుకు తన నిర్దోషిత్వాన్ని రుజువు చేసుకోవడం లేదు?
2. ఒక్క జగతి పబ్లికేషన్ చార్జిషీట్‌లోని సీబీఐ కేసులో 381 వాయిదాలు, ఈడీ కేసుల్లో 251 వాయిదాలు ఎందుకు తీసుకొన్నట్లు? వాయిదాలకు ముద్దాయి కాకుండా లాయర్ హాజరైతే కోర్టు తుది తీర్పు ఎలా వస్తుంది? కోర్టు తుది తీర్పును జాప్యం చేయడానికే కాదా ముద్దాయి గైర్హాజరౌతున్నది?
3. జగన్‌రెడ్డిపై 38 కేసులున్నది నిజం కాదా? వీటన్నింటికి సంబంధించి 3,500 వాయిదాలు ఎందుకు తీసుకున్నారు? మాజీ సీఎంలైన జయలలిత, లాలూప్రసాద్ యాదవ్, మధుకోడా, చౌతాల మొదలగు వారికిలేని మినహాయింపులు జగన్‌రెడ్డి ఎందుకు పొందుతున్నారు? నీతి, నిజాయతీపరుడైతే విచారణకు హాజరై తుదితీర్పు పొందవచ్చుగా? వేల వాయిదాలు ఎందుకు తీసుకుంటున్నాడు?
4. 2004లో రూ.1.73 లక్షలు మాత్రమే ఐటీ రిటర్న్ చూపిన జగన్‌రెడ్డికి.. నేడు అంటే 19 ఏళ్లలోనే లక్షల కోట్ల ఆస్తి ఎలా వచ్చింది? ఈ రేంజ్ లో పెరిగిన ముఖ్యమంత్రులెవరూ లేరు ఎందుకని? అధికారం అడ్డం పెట్టుకుని ప్రజాసంపద లూటీ వల్లే లక్షల కోట్లు వచ్చాయనేది జగమెరిగిన సత్యం కాదా?
5. తమ లూటీని, అబద్ధాల్ని చంద్రబాబు, రామోజీ గార్లకు అంటగట్టి.. రాసిన అబద్ధమే వందసార్లు నీలి మీడియాలో రాస్తే ఇకపై నమ్మరు జనం - కుక్కకాటుకు చెప్పు దెబ్బతో సమాధానం చెప్పకమానరు.

## చరిత్ర పునరావృతం కావాలి

### ఎన్టీఆర్ తొలి ప్రమాణ స్వీకార స్మృతులు పంచుకున్న చంద్రబాబు



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత ఎన్టీఆర్ తొలిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భాన్ని పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు మంగళవారం గుర్తు చేసుకున్నారు. ఈ మేరకు ఆనాటి ప్రమాణ స్వీకారోత్సవ ఫోటోను ఎక్స్ వేదికగా పంచుకున్నారు. నలభై ఒక్క ఏళ్ళ క్రితం 1983లో ఇదే రోజు (జనవరి 9) నందమూరి తారక రామారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటారు. దేశంలోనే మొదటిసారిగా సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారు. మళ్ళీ చరిత్ర పునరావృతం కావాలి. విధ్వంసకర పాలకుల పీడ నుంచి తెలుగు జాతి విముక్తిని పొంది ప్రపంచంలోనే అత్యుత్తమ స్థానాన్ని అందుకోవాలి. ఎన్టీఆర్ స్ఫూర్తిగా ఆ మహోదయం కోసం ఉద్యమిద్దామని చంద్రబాబు పిలుపు ఇచ్చారు.

## తారకరాముడి పట్టాభిషేకానికి 41 ఏళ్లు!!

1983 జనవరి 9. తెలుగు కీర్తి దిగ్దిశాంతాలు దాటిన రోజు. రాజకీయం ఏసీ గదులు దాటి గుడిసెకు చేరిన రోజు. పేదవాడికి అన్నం రుచి తెలిసిన రోజు. దేశంలో సరికొత్త రాజకీయం మొదలైన రోజు. నాటి ఢిల్లీ పాలకులకు తెలుగువాడి వాడి, వేడి తెలిసిన రోజు. తెలుగు జాతికి పండుగ రోజు. తెలుగు నేల పులకించిన రోజు. రాష్ట్రంలో 35 ఏళ్ల పాటు ఏకబిగిన పాలించిన పార్టీ అహంకారానికి చరమగీతం పాడిన రోజు. సరికొత్త ఆంధ్రావనికి నాంది పలికిన రోజు. నందమూరి తారకరాముడు తెలుగుదేశాధీశుడిగా పట్టాభిషిక్తుడైన రోజు.

రామారావు ప్రజల మనిషి. రాజభవన్ గోడలు ఆయనకు ఇరుకుగా అనిపించాయి. అందుకే తాను లాల్ బహదూర్ స్టేడియంలో ప్రజల సమక్షంలో ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయాలని కోరుకున్నారు. రాష్ట్ర చరిత్రలో అంతకు ముందు ఎవ్వరూ రాజభవన్ బయట ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయలేదు. 1983, జనవరి 9 వ తేదీన లాల్ బహదూర్ స్టేడియం రికార్డు సంఖ్యలో రెండున్నర లక్షల మంది జనంతో కిటకిటలాడింది. చాలామంది లోపలికి వెళ్లలేక బయటే ఆగిపోయారు.ఆ చారిత్రక సన్నివేశాన్ని స్వయంగా చూసేందుకు రాష్ట్రం నలుమూలల నుంచీ లారీల్లో, రైళ్ళలో, బస్సుల్లో జనాలు తరలివచ్చారు. హైదరాబాద్ నగరమంతా పండుగ వాతావరణం అలముకుంది.

ఆ రోజు జరిగిన ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఒక ప్రత్యేకత ఉంది. గాంధేయవాది అయిన కేసీ అబ్రహాం జనతా పార్టీ అధికారంలో ఉండగా ఆంధ్ర రాష్ట్రానికి గవర్నరుగా వచ్చారు. అంతకు ముందు పనిచేసిన రాష్ట్ర గవర్నర్లందరూ కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు వచ్చినవారే. అలాంటి అబ్రహాం రాష్ట్రానికి తొలి కాంగ్రేసేతర ముఖ్యమంత్రి గా రామారావు తో పదవీస్వీకార ప్రమాణం చేయించారు. రామారావు తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు.



ప్రమాణ స్వీకారోత్సవం తర్వాత ప్రజలను ఉద్దేశించి చేసిన అరగంట ప్రసంగంలో రామారావు తాను మ్యానిఫెస్టోలో చేసిన ప్రతి వాగ్దానాన్నీ పూర్తి చేస్తానన్నారు. ప్రజలకు సేవ చేయాలనేదే జీవితంలో తన ఏకైక కోరిక అని ఆయన నొక్కి చెప్పారు.

రామారావు రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన తరువాత కూడా ఆయన దైనందిక జీవనశైలిలో మార్పులేదు. విశ్రాంతికి అవకాశమే లేదు. ప్రజాసంక్షేమం కోసం ఆయన తన జీవితాన్ని అంకితం చేశారు. ఆయనకు అధికారం అంటే విలాసం కాదు, బాధ్యత. క్రమశిక్షణ, క్రమవర్తన, సమయపాలన ఆయన జీవితసూత్రాలు. అవి ఆయన రాజకీయ జీవితంలో కూడా భాగమయ్యాయి.

ముఖ్యమంత్రిగా జీతము తీసుకోనని రామారావు చెప్పారు.కానీ ప్రభుత్వ నిబంధనలు దానికి ఒప్పుకోవు. అందుకని నెలకు ఒక రూపాయి గౌరవ వేతనంగా తీసుకొనేందుకు అంగీకరించారు. వైభవోపేతమైన ముఖ్యమంత్రి నివాసానికి మారడానికి ఆయన అంగీకరించలేదు. తన అబిడ్స్ ఇల్లు తనకు చాలన్నారు. ఖరీదైన విలాసమంతమైన కార్లను వద్దన్నారు. అంబాసిడర్ కారు చాలన్నారు. ముఖ్యమంత్రి హోదాకు అనుబంధంగా వచ్చే ఎన్నో విలాసాలను సౌకర్యాలను ఆయన స్వచ్ఛందంగా వదులుకున్నారు.

## వసంత అవినీతి చిట్టా మొత్తం కోర్టు ముందు, ప్రజల ముందు ఉంచుతా

- ప్రకృతి సంపద దోచుకున్న నువ్వు, నాపై 10కోట్ల పరువు నష్టం దావా వేస్తావా?
- ముఖ్యమంత్రికి, మంత్రులకే పరువు లేదు, నీకు నేను క్షమాపణ చెప్పాలా?
- ధైర్యం ఉంటే అడ్వకేట్ కమిషన్ వేయించాలి
- మైలవరం ఎమ్మెల్యేపై దేవినేని ఉమా ఆగ్రహం



మైలవరం (చైతన్యరథం): వైసీపీ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్‌కు దమ్ము, ధైర్యం ఉంటే అడ్వకేట్ కమిషన్ వేయించాలి.. ప్రకృతి సంపద దోచుకున్న నువ్వు కూడా నాపై రూ.10 కోట్లకు పరువు నష్టం దావా వేయద మా.. వైసీపీ పాలనలో ముఖ్యమంత్రి, మంత్రికే పరువు లేదు. అలాటింది నేను... నీకు క్షమాపణ చెప్పాలా అని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మండిపడ్డారు. ఏం చేసుకుంటా వో చేసుకో... నీ అవినీతిపై కోర్టులోనే తెల్చుకుంటానని మైలవరం ఎమ్మెల్యే కృష్ణప్రసాద్‌కు సవాల్ విసిరారు. వైసీపీ ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ తనకు పంపిన లీగల్ నోటీసులపై మంగళవారం మైలవరం నియోజకవర్గం లోని పార్టీ కార్యాలయంలో దేవినేని ఉమామహేశ్వర రావు మీడియా సమావేశం నిర్వహించారు. అధికారా న్ని అడ్డుపెట్టుకుని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ నియో జకవర్గంలోని చేయని అవినీతి లేదని, ప్రకృతిలోని పంచభూతాలతో పాటు... థర్మల్ పవర్ స్టేషన్ నుంచి వచ్చే బూడిదను సైతం దొంగిలించి అమ్ముకున్న నీచ చరిత్ర ఆయనది అని దేవినేని ఉమా ధ్వజమెత్తారు. అక్రమంగా సంపాదించిన డబ్బు కోసం ముఖ్యమంత్రి కార్యాలయం చుట్టూ తిరగడమే పనిగా పెట్టుకున్నార ని...ఒక ప్రజాప్రతినిధిగా అభివృద్ధి కోసం కాక... కాం ట్రాక్టుల బిల్లుల కోసం సీఎంవో చుట్టూ తిరగడం నియోజకవర్గం ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యమన్నారు. దోచుకున్న సొమ్ముతో ప్రశ్నించిన వారిపై దాడులు చేయించడం వసంతకు పరిపాటిగా మారిందని, కొండ పల్లి అడవిలో కృష్ణ ప్రసాద్ చేసిన దోపిడీకి అధికారులు బలైయ్యారని అన్నారు. ఇసుక దోపిడీని ప్రశ్నించిన గంటా నవీన్ అనే విలేఖరిని అనుచరులతో చంపిం చారని, వసంత కుటుంబం మొత్తం ఏ రోజు ఏ పార్టీ లో ఉంటారో వారికే తెలియదన్నారు. అవసరాన్ని బట్టి రంగులు మార్చే వారు కూడా తమపై పరువునష్టం కేసులు వేయడం బాధాకరమన్నారు. వాటాల్లో తేడా రావడంతో అనేక సార్లు తాడేపల్లి ప్యాలెస్‌లో కృష్ణ ప్రసాద్ కళ్ల జోళ్లు పలిగిపోయిన మాట వాస్తవం కాదా? అయినా సిగ్గులేకుండా మరోసారి ఎమ్మెల్యే టిక్కెట్ కోసం జగన్ కాళ్ల దగ్గర కాపాలా కాస్తున్నాడని అన్నారు.

పొదిలి రవి అనే నీ బంధువుని బినామీ ఆస్తుల కోసం చంపలేదా? గత ఎన్నికల్లో పది రూపాయాల నోట్లు చించి ఎన్నికల సమయంలో డబ్బు పంపిణీ చేసింది నిజం కాదా? ఇలా చెప్పలేని, రాయలేని ఘోరాలకు పాల్పడిన వసంత కృష్ణ ప్రసాద్... నాపై పరువు నష్టం కేసులు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. వసంత పాపాలన్నింటికి లెక్కగట్టి బదులు తీర్చుకునే సమయం ఆసన్నమైందని, వచ్చే ఎన్నికల్లో మైలవరం నియోజకవర్గం నుంచి ప్రజలే తరిమికొట్టడం ఖాయమని దేవినేని ఉమా పేర్కొన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని చేసిన అవినీతిని కక్కిస్తామని, రాబోయే రోజుల్లో శిక్ష అనుభవించక తప్పదని దేవినేని ఉమామహేశ్వరరావు హెచ్చరించారు.

## రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గేట్లయితే తప్పుకోండి

- ఏ అధికారి ఎలా ఉన్నారో మా దగ్గర నివేదిక ఉంది
- దేశంలోని ఎక్కడా లేని ఫిర్యాదులు ఏపీలోనే ఎందుకొస్తున్నాయి?
- రాష్ట్ర అధికారులపై ఈసీ మండిపాటు

అమరావతి,చైతన్యరథం: రాష్ట్రంలో ఓటర్ల జాబితా తయారీలో భారీగా అక్రమాలు జరుగుతున్నాయని, ఎన్నికల అధికారులు చాలా మంది అధికార పార్టీకి కొమ్ముకాస్తున్నారంటూ ప్రతిపక్ష నేతలు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో రాష్ట్రంలో అధికారుల తీరుపై కేంద్ర ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. సోమవారం రాత్రి రాష్ట్రానికి చేరుకున్న కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధులు మంగళవారం రాజకీయ పార్టీల నేతలతో భేటీ అయ్యారు. టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్.. కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధులను కలిసి ఓటర్ల జాబితా తయారీకి సంబంధించి రాష్ట్రంలో జరుగుతున్న అక్రమాలపై ఫిర్యాదు చేశారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల అధికారులతో సమావేశమైన కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధులు రాష్ట్రంలో ఓటర్ల జాబితాలో జరుగుతున్న అవకతవకలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో ఏం జరుగుతుందో అన్నీ తెలుసుకొని వచ్చామన్నారు. ముఖ్యంగా విజయవాడ, తిరుపతి, అనంతపురం అధికారులపై సీరియస్ అయ్యారు. నిబంధనల ప్రకారం సరైన చర్యలు తీసుకోవడం లేదని, అధికార పార్టీకి కొమ్ముకాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రగిరి నియోజకవర్గంపై అధికారులను నిలదీశారు. రాజకీయ ఒత్తిడులకు తలొగ్గి పనిచేస్తే తప్పుకోవాలని అధికారులకు సూచించారు. రాజకీయ పార్టీలతో అనుబంధం ఉంటే కూడా తప్పుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. ఏపీలో ఏ అధికారి ఎలా ఉన్నారో మా దగ్గర రిపోర్ట్ ఉందన్నారు. మాకు తెలియదని మీరు అనుకోవద్దని హెచ్చరించారు. దేశంలో ఎక్కడాలేని విధంగా ఏపీ నుంచి ఇన్ని ఫిర్యాదులు ఎందుకు వస్తున్నాయని అధికారులపై కమిషన్ ప్రశ్నల వర్షం కురిపించారు. ఫామ్-7లు పరిశీలనపై ఈఆర్‌వోలు, ఇతర అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. చాలా సందర్భాల్లో చీఫ్ కమిషనర్ రాజీవ్‌కుమార్ జోక్యం చేసుకొని ప్రశ్నించారు. షెడ్యూల్ వచ్చేలోగా చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధులు హెచ్చరించారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయి

**మాజీమంత్రి కన్నా ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు**

**విజేతలకు బహుమతులు అందజేసిన టీడీపీ నేతలు వర్ల రామయ్య . జీవీ ఆంజనేయులు**

సత్తెనపల్లి(చైతన్యరథం): క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీక దృఢత్వానికి మనో వికాసానికి ఎంతో దోహదపడతా యని మాజీమంత్రి, నియోజకవర్గ టీడీపీ నేత కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ప్రతి ఒక్కరు విద్యతతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకొని తమ ప్రతిభపాటవాలను ప్రదర్శించాలన్నారు. గ్రామీణస్థాయి నుండి క్రీడల్లో నైపుణ్యం పొందిన క్రీడాకారులే రాష్ట్ర వ్యాప్తంగా, దేశవ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా రాణించగలుగుతున్నారని అన్నారు. మంగళవారం సత్తెనపల్లి నియోజకవర్గంలో కన్నా లక్ష్మీనారాయణ అధ్వర్యంలో జరిగిన కబడ్డీ టోర్నీ పోటీల విజేతలకు టీడీపీ నేతలు వర్ల రామయ్య, జీ.వీ ఆంజనేయులు బహుమతులు ప్రధానం చేశారు. ఓపెన్ కబడ్డీ పురుషుల విభాగంలో మొదటి బహుమతి - నకరికల్లు యూత్... రెండో బాహుమతి - దేచవరం యూత్... మూడవ బహుమతి -దమ్మాలపాడు చేగువేరా... నాలుగో బహుమతి- ప్రశాంత్ యూత్ గెలుచుకున్నాయని నేతలు వెల్లడించు. ఓపెన్ కబడ్డీ మహిళ విభాగంలో మొదటి బహుమతి-కృష్ణ యూనివర్సిటీ... రెండో బహుమతి - ఉయ్యూరు... మూడవ బహుమతి - సత్తెనపల్లి A.. నాలుగో బహుమతి -సత్తెనపల్లి B జట్లు విజయం సాధించడంతో బహుమతులు అందజేశారు.



# ముక్కలు అవుతున్న ఫ్యాన్ రెక్కలు!

మునులు, రుషులు తలపెట్టిన యజ్ఞయాగాదులను కంటికి కనిపించకుండా మారీచుడు అనే రాక్షసుడు భగ్నం చేసేవాడని పురాణాల్లో వుంది. అటువంటి మారీచుడి లక్షణాలు మించి ఉన్నజగన్ రెడ్డి అయిదేళ్ళ కిందట ఒక్క చాన్స్ అంటూ ప్రజలను మాయ మాటలతో బుట్టలో వేసుకొని రాష్ట్రాన్ని చెరబట్టిన కీచకుడు జగన్‌రెడ్డి. ఆయన అయిదేళ్ళ మోసాల చరిత్ర ఎలా అభివర్ణించాలో తెలియని పరిస్థితి. నేడు మారీచుడిని మించిన మాయావి పరిపాలనను అంతమొందించడానికి ఏకం కావాల్సిన వాళ్లు అందరూ ఏకమవుతున్నారు. 2019 ఎన్నికల సమయంలో 25 మంది ఎంపీలను ఇస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా సాధిస్తానని, పోలవరం ప్రాజెక్టుపూర్తి చేస్తానని, మద్యపాన నిషేధం, ఏటా జాబ్ కేలెండరు, భారీ డీఎస్సీ, వారంలోగా ఉద్యోగులకు సీపీఎస్ రద్దు.వంటి అనేక హామీలిచ్చిన జగన్ రెడ్డి అధికారంలోకి రాగానే అన్నిటికి పంగనామాలు పెట్టారు. కరెంటు చార్జీల పెంపు, పెట్రో ధరలపై పన్ను బాదుడు, చెత్త పన్ను, ఆస్తి పన్ను పెంపు వంటివాటితో జనం నడ్డి విరిచారు.ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేకుండా చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు. ఏ వర్గాన్ని కదిపినా జగన్‌ను తిట్టడమే తప్ప,సంతోషంగా ఉన్నామని ఎవ్వరు చెప్పడంలేదు.అధికారం చేపట్టిన నాటి నుంచి విధ్వంసమే ఎజెండాగా ఆయన పాలన సాగించారు. నాటి గోబెల్స్‌ను మించి ఎన్నికలకు ముందు అసత్యాలను ప్రచారం చేశారు. నాడు చేసిన ఆరోపణలలో వాస్తవం లేదని ఇప్పుడు ఆయన ప్రభుత్వమే అధికారికంగా ప్రకటించింది. జగన్ రెడ్డి ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన విషయం వాస్తవమే కానీ జగన్‌రెడ్డి ప్రజాస్వామ్యబద్ధంగా పాలన సాగించలేదు. కానీ నీలి మీడియా, కూలి మీడియా,గాలి మీడియా జగన్ ని వీరుడు, శూరుడిగా ప్రచారం చేశాయి. వాస్తవంలో జరిగింది ఏమిటి? ఎక్కడ చూసినా,ఎటు చూసినా వంచనే. ప్రభుత్వ నిర్ణయాలలో అణువణువునా కపటత్వం నిండి ఉంది . వ్యవస్థలను పూర్తిగా విధ్వంసం చేశారు.అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అయిదేళ్లలో దాదాపు ఆరు వందల కోట్ల రూపాయలను జగన్‌రెడ్డి తన సొంత మీడియాకు ప్రకటనల రూపంలో దోచిపెట్టారు. స్వతంత్ర భారత దేశంలో ఒక ప్రభుత్వం సొంత మీడియాకు ఇంత భారీ మొత్తం ప్రకటనల పేరుతో దోచి పెట్టడాన్ని ఇప్పుడే చూస్తున్నాము. జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయింది.

## అయిదేళ్ళ జగన్ పాలనలో భాధితులందరూ హాహాకారాలు

అయిదేళ్లుగా అధికారం బాధ్యత అన్న విషయం విస్మరించి రాజ్యం వీరభోజ్యం అన్నట్టుగా బరి తెగించి పరిపాల సాగించారు.జగన్‌రెడ్డి ప్రభుత్వ మోసాలు అన్నీ వెలుగులోకి వచ్చాయి. ప్రజలు ఒకసారి మోసపోయి ఉండొచ్చు.పదే పదే మోసపోరు.అందుకే ప్రజలు కూడా అవగాహనకు వచ్చారు. రాక్షసుడు చెర నుంచి రాష్ట్రాన్ని రక్షించుకోకపోతే ఆంధ్రప్రదేశ్ ఎప్పటికీ కోలుకోలేదని ప్రజలు తెలుసుకున్నారు. అయిదేళ్లుగా ఆత్మస్తుతి, పరనిందతో,కట్టు కథలు,కాకి లెక్కలతో కాలం వెళ్ల బుచ్చారు. జగన్‌రెడ్డి ప్రభుత్వ కపట నాటకాలను ప్రజలు గ్రహించారు. పాలన ప్రజాకంటకంగా మారినప్పుడు పాలకుడికి వ్యతిరేకంగా బాధితులంతా ఏకమవుతారు.గత ఎన్నికల్లో జగన్‌కి అండగా నిలబడిన అనేక మంది దూరం అయ్యారు. బాధితుల సంఖ్య పెరిగేకొద్దీ జగన్‌కి దిక్కు తోచడం లేదు. 2019కి ముందు జగన్‌రెడ్డికి ఒక్క చాన్స్ ఇవ్వాలనుకున్నారు. రాజశేఖర రెడ్డిని గుర్తు చేసుకొని జగన్‌రెడ్డిని ఆశీర్వదించారు. నేడు అనేక మంది ఆయన అయిదేళ్ళ పాలనలో భాధితులు గా మారి హాహాకారాలు చేస్తున్నారు.ఏదేమైనా ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి అయిదేళ్ళ పీరియడ్ మరో మూడు నెలల్లో ముగిసి పోతుంది.ఆంధ్రప్రదేశ్ ప్రజలు అప్రమత్తం అవుతున్నారు. ప్రజలు మళ్లీ మోసపోతే ఆంధ్రప్రదేశ్ అధఃపాతాళానికి చేరుతుందని గ్రహించారు. తనకు వ్యతిరేకంగా ఎందుకు అందరూ సంఘటితం అవుతున్నారో ఆత్మపరిశీలన చేసుకోకుండా జగన్ ఇంకా మేక పోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. అప్పులు చేసి సంక్షేమం పేరిట డబ్బులు పంచడం మినహా రాష్ట్ర భావి ప్రయోజనాల కోసం ఒక్కటంటే ఒక్క మంచి పనిచేసినట్టు జగన్ అండ్ కో చెప్పగలరా?ఇన్నాళ్లు తనకి అండగా నిలబడినవారు ఇప్పుడు తన వెంట ఎందుకు లేరో తెలుసుకోగలిగితే తాను మంచివాడో కాదో జగన్‌రెడ్డికి తెలుస్తుంది.

## తాడేపల్లి ప్యాలెస్ గేటు ముందు శాపనార్థాలు పెట్టి పార్టీని వీడుతున్న ఎమ్మెల్యేలు

జగన్మోహన్‌రెడ్డిపై సొంత పార్టీ ఎమ్మెల్యేలలో ధిక్కార స్వరం పెరిగిపోయింది. ఎమ్మెల్యేల వికెట్లు టప టపా పడుతున్నాయి. పార్టీలో ఎవరు ఉంటారో, ఎవరు పోతారో తెలియని విచిత్ర పరిస్థితి. ఇన్‌చార్జ్‌ల బదిలీలు, సీట్ల వ్యవహారం వైసీపీలో గందరగోళంగా మారింది. పార్టీ పెద్దలు తీసుకుంటున్న నిర్ణయాలు వారికే రివర్స్ కొడుతున్నాయి.జగన్ కి వీరవిధేయులుగా ఉన్నవారే తాడేపల్లి ప్యాలెస్ గేటు ముందు నిలబడి దండం పెట్టి, శాపనార్థాలు పెట్టి పార్టీని వీడుతున్నారు. ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను తాడేపల్లి ప్యాలెస్ లోపలికే రానివ్వలేదు. నాలుగున్నరేళ్లుగా అపాయింట్‌మెంట్ దొరక లేదని, కష్టకాలంలోనూ జగన్ వెంట నడిచాం, అధికారంలోకి వచ్చాక ఒక్క పని చేయకున్నా భరించాం అని, సకల శాఖల మంత్రి నుంచి ఏ ఆదేశం వచ్చినా శిరసావహించాం అని, పార్టీ ఆదేశాల మేరకు గడప గడపకు వెళ్లి ప్రజలతో తిట్లు తిన్నాం.అయినా ఒక్క నిమిషం సొంత పార్టీ ఎమ్మెల్యేలకు సీఎం సమయం ఇవ్వలేదని, ఇప్పుడు సర్వేల పేరుచెప్పి తమకు టికెట్లు నిరాకరిస్తున్నారని అందుకే తమ దారితాము చూసుకొంటున్నాము అంటున్నారు ఎమ్మెల్యేలు.ఇటీవలే పార్టీ కండువా కప్పుకున్న మాజీ క్రికెటర్ అంబటి రాయుడు సైతం కండువా కప్పుకున్నంత సేపు కూడా వైసీపీలో ఇమడలేకపోయారు. తెలుగుదేశంలోకి దారిలేక కాంగ్రెస్ రూపంలో ప్రత్యామ్నాయం కనిపిస్తోంది. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుమార్తె షర్మిల పీసీసీ పగ్గాలు చేపడతారన్న వార్తలతో అసంతృప్తికులు అటు వైపు చూస్తున్నారు.దీంతో జగన్ శిబిరం కలవరపడుతోంది . తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని. పార్టీని వీడి వెళ్లొద్దని ఫోన్లు చేస్తున్నారు. రాయబారాలూ నడుపుతున్నారు. నాలుగేళ్ల తొమ్మిది నెలలుగా తమ ముఖమే చూడలేదని వచ్చిన దూతలతోఇన్నాళ్లూ పడిన అవమానాలు చాలని ముఖంపైనే చెప్పేస్తున్నారు ఎమ్మెల్యేలు.

## అధికారం, ఆస్తులలోనూ వాటా ఇవ్వకుండా షర్మిలకు అన్యాయం

ఒకప్పుడు జగనన్న వదిలిన బాణం ఆయనపైనే గురిపెట్టడంతో జగన్ రెడ్డి ఉక్కిరిబిక్కిరవుతున్నారు. 2019 ఎన్నికల వరకు జగన్‌రెడ్డి విజయం కోసం అహర్నిశలు కృషి చేసిన బ్రదర్ అనిల్, విజయమ్మ, షర్మిలను జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని దూరంగా గెంటివేసారు. అధికారంలోకి వస్తే షర్మిలకు రాజ్యసభ సీటు కేటాయించేలా అన్నా-చెల్లెళ్ల మధ్య ఒప్పందం కుదిరింది. ఆ తర్వాత షర్మిలను రాజ్యసభకు పంపడానికి జగన్ నిరాకరించారు. ఆ తర్వాత ఆస్తులలో వాటా ఇవ్వడానికి కూడా నిరాకరించారు. దీంతో అన్నా-చెల్లెళ్ల మధ్య తీవ్ర స్థాయిలో మనస్పర్థలు ఏర్పడ్డాయి. షర్మిల తెలంగాణలో సొంత పార్టీ ఏర్పాటు చేశారు. అధికారంలోనూ, ఆస్తులలోనూ వాటా ఇవ్వకుండా తమకు అన్యాయం చేయడాన్ని జీర్ణించుకోలేకపోతున్న షర్మిల దంపతులు జగన్‌రెడ్డి దూరం అయ్యారు.నేడు కుటుంబాల్లో చిచ్చులు పెడతారు,కుట్రలు చేస్తారు అంటున్న జగన్‌రెడ్డి ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పగలరా? తల్లీ, చెల్లీ వెళ్లగొట్టడానికి ఎవరు కారణం? తోడబుట్టిన షర్మిలకు ఆస్తిలో వాటా ఇవ్వడానికి జగన్‌రెడ్డి నిరాకరించడానికి ఎవరు కారణం? సొంత బాబాయిని చంపింది ఎవరో, చంపించింది ఎవరో తేటతెల్లమైన తర్వాత కూడా నిందితుల తరపున వకాల్తా పుచ్చుకొని నిందితులను కాపాడుతున్నది ఎవరు? రిలయన్స్ పై ఆరోపణలు చేసి తర్వాత రిలయన్సు అధినేత చెప్పిన రాజ్యసభ ఇవ్వడానికి కారణం ఎవరు? సొంత చెల్లెలు కాంగ్రెస్ పార్టీలో చేరడానికి కారణం ఎవరు?భారీ మెజారిటీతో అధికారంలోకి వచ్చిన చేసిన జగన్ తన అహంకార వైఖరి వల్ల ఫ్యాన్ రెక్కలు ముక్కలు అవుతున్నాయి అంటున్నారు. కావునా ఇన్నాళ్లు తనకి అండగా నిలబడినవారు ఇప్పుడు తన వెంట ఎందుకు లేరో తెలుసుకోగలిగితే తాను మంచివాడో కాదో జగన్‌రెడ్డికి తెలుస్తుంది.

# జగన్ రెడ్డిని ఇంటికి పంపించాల్సిన సమయం ఆసన్నమైంది

- టీడీపీ-జనసేన కలయికతో వైసీపీలో వణుకు -

- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ పాల్గొన్న టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు



విజయవాడ (చైతన్యరథం): నాలుగున్నరేళ్లుగా రాష్ట్ర ప్రజలకు నరకం చూపిస్తున్న జగన్ రెడ్డిని ఇంటికి పంపించాల్సిన సమయం ఆసన్నమైందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. మంగళవారం విజయవాడలోని 36వ డివిజన్ హనుమాన్ పేటలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. గత టీడీపీ హయాంలో నియోజకవర్గంలో తాను చేపట్టిన అభివృద్ధి తప్ప వైసీపీ పాలనలో ఒక్క శాతం కూడా పనులు ముందుకు సాగలేదన్నారు. చంద్రబాబు - పవన్ కళ్యాణ్ నిబద్ధత కలిగిన నేతలని వీరి కలయిక వల్ల రాబోయే రోజుల్లో ప్రజలకు మేలు జరగడం ఖాయమన్నారు. వైసీపీ ప్రభుత్వంలో తాము ఎదుర్కొంటున్న సమస్యలు గురించి మహిళలు వారి బాధలు చెబుతుంటే ఎంతో బాధాకరంగా ఉందన్నారు. నాలుగున్నరేళ్లుగా నిత్యావసరాల ధరలు పెంచడంతో పాటు, డీజీల్, పెట్రోల్, విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసీ బస్ ఛార్జీలు, ఇంటి పన్నులు ఇలా అన్ని విధాలుగా ప్రజల్ని దోచుకుంటున్నారని అన్నారు. సంక్షేమం పేరుతో రూ.10 ఇచ్చి రూ.100 దోచుకుంటున్న జగన్ సర్కార్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలోని యువతకు ఉపాధి అవకాశాలు లేకపోవడంతో చదువుకున్న విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నారని అన్నారు. నవరత్నాలతో పేరుతో పేదల్ని జగన్ రెడ్డి మోసం చేస్తున్నారని, ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తూ రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తున్నారని అన్నారు. టీడీపీతో రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని బొండా ఉమా కోరారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే టీడీపీ మ్యానిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండ అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రానున్న ఎన్నికల్లో వైసీపీకి చరమగీతం పాడాలి

గుడివాడలో వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం


గుడివాడ (చైతన్యరథం): రానున్న ఎన్నికల్లో వైసీపీకి చరమగీతం పాడాలని గుడివాడ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ వెనిగండ్ల రాము ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం నందివాడ మండలం, పెద్దలింగాల గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. గ్రామ కూడలిలో రచ్చబండ ఏర్పాటు చేసి వెనిగండ్ల రాము మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపించి చంద్రబాబునాయుడును మళ్లీ సీఎంగా చేయాలని కోరారు. తద్వారా రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల వారిని వైసీపీ ప్రభుత్వం నిలువునా ముంచిందని, రానున్న ఎన్నికల్లో ఆ పార్టీకి బుద్ధి చెప్పి టీడీపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీమంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, గుడివాడ అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జీ, గుడివాడ నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, జనసేన జిల్లా కార్యదర్శి కొదమల గంగాధరరావు, తెలుగుదేశం నందివాడ మండలం ప్రెసిడెంట్ దానేటి సన్యాసిరావు, జనసేన నందివాడ మండలం ప్రెసిడెంట్ సువారి తారక రామారావు, జనసేన టౌన్ నాయకులు వై శ్రీనివాసరావు, జనసేన నందివాడ మండలం కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రా..కదలిరా" బహిరంగసభ టీడీపీ గెలుపుకు నాంది పలకనుంది: కోండ్రు



రాజాం చైతన్యరథం: బొబ్బిలిలో చంద్రబాబు భహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ కోండ్రు మురళీమోహన్ రా..కదలిరా" బహిరంగసభ టీడీపీ గెలుపుకు నాంది పలకనుంది అని అన్నారు. మంగళవారం బొబ్బిలిలో రాజా ఆర్ ఎస్ ఆర్ కె రంగారావు కాలేజీ గ్రౌండ్ లో జరగనున్న చంద్రబాబు భహిరంగసభ స్థలా ప్రాంగణంను మంగళవారం వెళ్లి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ బహిరంగ సభకు రాష్ట్రం నలుమూలల నుండి నాయకులు కార్యకర్తలు అభిమానులు రానున్నారని తెలిపారు. ఒక్క రాజాం నియోజకవర్గం నుండి ఇరవై రెండు వేల మందికి పైగా "రా కదలిరా" సభకు వెళ్లనున్నారని తెలిపారు.

మరో 90 రోజుల్లో వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ అవ్వనుందన్నారు. మళ్లీ చంద్రబాబు పాలనతో రాష్ట్రంలో పసుపుజెండా ఎగరడం ఖాయం అన్నారు.ఈ నియంత వైసీపీ ప్రభుత్వంకు ప్రజలు బుద్ధిచెప్పే సమయం ఆసన్నమైందన్నారు. చంద్రబాబు పాలనను ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజాం నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.


ఆలోచించు ఆంధ్రుడా!
విద్యారంగానికి ఎవరేం చేసారు?
బాలికలకు సైకిళ్ల పంపిణీ
టీడీపీ హయాంలో 5.61 లక్షల సైకిళ్ల పంపిణీ
వైసీపీ హయాంలో రద్దు
బాలికల హాజరు శాతం పడిపోవటానికి,
ఇది ఒక కారణం